

సూర్యలంక సముద్ర తీరం

6

సముద్ర స్నానాలు నిషేధం

- నేడు కార్తిక పౌర్ణమికి భక్తులకు అనుమతి లేదు
- ప్రకటించిన ఆర్డీవో పి గ్లోరియా



మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి పడమర బాపట్లలో నీటమునిగిన దోస పైరు

మళ్లీ వర్షం!

- బాపట్లలో కుండపోత వాన
- తీవ్ర ఆందోళనలో రైతులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

మొంథా తుఫాన్ దాదాపుగా పంటలను ఊడ్చేసింది. తుఫాన్ తీరం దాటి ఆరు రోజులు గడుస్తున్నా ఇంకా పొలాలు చెరువులనే తలపిస్తున్నాయి. పంట చేలల్లో నిలబడిన నీళ్లను బయ టకు పంపించడానికి అన్నదాతలు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇంజన్ల ద్వారా, పొలాల గట్లకు గండి కొట్టి నీటిని బయటకు పంపుతున్నారు. ఇప్పుడిప్పుడే నీళ్లు తగ్గి కొంచెం పంటలు తేలి కనబడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓ వైపు వాతావరణ శాఖ అల్పపీడన హెచ్చరికలు రైతులను కలవరపెడుతుంటే.. మంగళవారం సాయంత్రం బాపట్లలో గంటన్నర పాటు కురిసిన భారీ వర్షం వారిని తీవ్ర ఆందోళనకు గురిచేసింది. చీరాలలో చిరు జల్లులు కురవగా, జిల్లా వ్యాప్తంగా మేఘావృతమైంది. జిల్లా వ్యాప్తంగా ముంపు బారిన వరి పంట విస్తీర్ణమే 68 వేల ఎకరాలుగా వ్యవసాయశాఖ లెక్కతేల్చింది. వరి కంకులు నీళ్లలో రోజులు తరబడి ఉండడంతో.. తాలు ఎక్కువగా వచ్చి దిగుబడుల్లో భారీ కోత తప్పదనే అభిప్రాయం రైతులు వ్యక్తం చేస్తున్నారు. మరికొన్ని చోట్ల పంట మొత్తం నేలవాలి నీళ్లలోనే ఉండిపోవడంతో కుళ్లిపోయే స్థితికి చేరుకుందని వాపోతున్నారు. కూరగాయల పైర్లు కూడా నీటము నగడంతో పెట్టుబడి మొత్తం వర్షార్పణమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంకోసారి పంట పొలాలు ముంపు బారిన పడితే ఇక పూర్తిగా దిగుబడులపై ఆశలు వదిలేసుకోవడమేనని అన్నదాతలు చెబుతున్నారు.

కొనుగోళ్లు.. కంటితుడుపే

బర్లీ పొగాకు రైతులకు అన్యాయం జరగదు.. చివరి ఆకు వరకు కొనుగోలు చేస్తాం.. అని ఒకవైపు ప్రభుత్వం చెబుతోంది. అయితే క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా ఉంటున్నాయని రైతులు వాపోతున్నారు. బర్లీ రైతులను గట్టెక్కించాలని ప్రభుత్వం మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించగా.. నెలల తరబడి కొనుగోళ్ల ప్రక్రియను సాగదీస్తోంది. ఇప్పటికి రెండు విడతలుగా గడువు పొడిగించినా కొనుగోళ్ల ప్రక్రియ కంటితుడుపుగానే సాగుతోంది. దీంతో పొగాకు దిగుబడులను అటు నిల్వ చేసుకోలేక.. ఇటు ఎప్పుడు కొనుగోలు చేస్తారో తెలియక రైతులు అల్లాడుతున్నారు. ఇదే సమయంలో ఇటీవల మొంథా తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు బర్లీ రైతులను ముంచేశాయి. బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాలకు సంబంధించి మూడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినా.. కొనుగోళ్లకు సంబంధించి మార్క్‌ఫెడ్ దాగుడుమూతలపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

పొగాకుపై మార్క్‌ఫెడ్ దాగుడు మూతలు

- గడువు పెంపుతో సరి.. కొనుగోళ్లు నామమాత్రం
- మొంథా తుఫాన్‌తో బర్లీ రైతు మరింతగా కుదేలు
- 20,000 క్వింటాళ్లకు అనుమతివ్వాలని తాజాగా ప్రతిపాదనలు



పర్చూరు : ఉప్పుటూరులో తడిచిన పొగాకును ఆరబెడుతున్న రైతులు

(బాపట్ల, ఆంధ్రజ్యోతి)

జూన్ చివరి వారంలో బర్లీ కొనుగోళ్లను చేపట్టిన మార్క్‌ఫెడ్, సెప్టెంబరు చివరి వరకు సేకరణ జరుపుతామని తొలుత ప్రకటించింది. ఆ గడువు ముగిసే నాటికి గుంటూరు,బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల పరిధిలో 2,08,510 క్వింటాళ్ల బర్లీని కొనుగోలు చేసినట్లు అధికారిక గణాంకాలే చెబుతున్నాయి. రైతుల (మిగతా 6వ పేజీలో)

50 వేల క్వింటాళ్లకు 9 వేలు

నాలుగు జిల్లాల పరిధిలోని రైతుల దగ్గర బర్లీ నిల్వలు ఇంకా 50,000 క్వింటాళ్ల వరకు ఉన్నట్లు క్షేత్రస్థాయి పరిస్థితులు చెబుతున్నాయి. రెండు దఫాలుగా గడువు పొడిగించిన సమయంలో 25,000 క్వింటాళ్లు కొనుగోళ్లు జరపాల్సి ఉంది. అయితే గడవు ముగిసేప్పటికి 9,000 క్వింటాళ్లతోనే సరిపెట్టింది. అయితే షెడ్యూల్ ఇచ్చినా రాకపోవడం వల్లే కొనుగోళ్లు అంతగా జరగలేదని మార్క్‌ఫెడ్ ప్రకటనపై రైతులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



గ్యాస్ సిలిండర్ల లారీ బోల్తా!

- డ్రైవర్ మృతి, గుండెపోటే కారణం?



రాంబాబు(ఫైల్)

వేమూరు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): వేమూరులో మంగళవారం మధ్యాహ్నం గ్యాస్ సిలిండర్ల లారీ అదుపుతప్పి రోడ్డు మార్జిన్‌లో ఉన్న కాల్వలో పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. విజయవాడ అర్బన్ పరిధిలోని అజిత్‌సింగ్ నగర్‌కు చెందిన డ్రైవర్ శాఖమూరి రాంబాబు (54) రేపల్లె నుంచి ఖాళీ సిలిండర్ల లారీని విజయవాడకు తీసుకెళ్తున్నాడు. వేమూరు - ధర్మాపురం మధ్య వాటర్ ట్యాంకు దాటిన తర్వాత లారీని డ్రైవర్ రోడ్డు పక్కకు పెట్టేందుకు ప్రయత్నిస్తుండగా ఈ ప్రమాదం సంభవించినట్లు స్థానికులు భావిస్తున్నారు. రాంబాబు స్టీరింగ్ పట్టుకుని అదేస్థానంలో మృతి చెందాడు. అతని మృతదేహాన్ని స్థానికులు బయటకు తీశారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ శ్రీనివాసరావు స్పందిస్తూ.. డ్రైవర్‌కు గుండెపోటు రావడంతో లారీని పక్కకు తీసే సందర్భంలో అదుపు తప్పి పడిపోవడం జరిగిందన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డ్రైవర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తంగా తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు చెప్పారు.

ఒప్పందం లేకుండానే ప్రోత్సాహం



జార్లపాలెం వద్ద సాగు చేసిన వైట్‌బర్లీ పొగాకు

- రైతుల వెంట పడుతున్న కంపెనీల ప్రతినిధులు
- వైట్ బర్లీ సాగుకు చర్చలు

అద్దంకి, నవంబరు4 (ఆంధ్రజ్యోతి): బర్లీ పొగాకు సాగు చేసిన రైతులను గతేడాది ఆయా కంపెనీలు నిండా ముంచాయి. సాగు సమయంలో ప్రోత్సహించి కొనుగోలు సమయానికి చేతులెత్తేశాయి. రాష్ట్ర ప్రభుత్వం ఆయా కంపెనీల ప్రతినిధులతో పలు దఫాలు చర్చలు జరిపినా ఏమాత్రం కనికరించ లేదు. వైట్ బర్లీ పొగాకును మా త్రం కొన్ని కంపెనీలు కొంత మేర, మరికొన్ని మొక్కుబడిగా కొనుగోలు చేశాయి. ఇక బ్లాక్ బర్లీ పొగాకు రైతుల వద్దనే నిల్వ ఉండి పోయింది. కూటమి ప్రభుత్వమే పంట కొనుగోలు చేసి నిల్వ చేసింది. ఈ ఏడాది బర్లీ పొగాకు సాగు చేయవద్దని ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించింది. ఒక వేళ వైట్ బర్లీ పొగాకు సాగు చేసే పక్షంలో ఆయా కంపెనీల నుంచి ముందస్తుగానే ఒప్పంద పత్రాలు తీసుకోవాలని వ్యవసాయశాఖ ప్రకటించింది. కానీ, ప్రస్తుతం పలు కంపెనీల ప్రతినిధులు ఆయా గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి.. వైట్ బర్లీ పొగాకు సాగు చేయాలని రైతులను ప్రోత్సహిస్తున్నారు. ఇప్పటికే పలువురు రైతులతో వైట్ బర్లీ నారు మళ్లు కూడా పోయించారు. వర్షాలకు పలు చోట్ల పంట సాగు చేసిన పొలాలు, నారుమళ్లు దెబ్బతినడంతో మళ్లీ సాగు చేయాలని కోరుతున్నారు. అయితే రైతులను ప్రోత్సహిస్తున్న ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంకా ఒప్పంద పత్రాలు ఇవ్వకుండానే ఊరిస్తున్నట్లు తెలుస్తుంది. అదును దాటిపోతుండటంతో కొందరు రైతులు ధైర్యం చేసి సాగు చేస్తుండగా, మరికొందరు వేచిచూసే ధోరణితో ఉన్నారు. ఈ విషయమై మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటకృష్ణను వివరణ కోరగా వైట్ బర్లీ సాగు విషయంలో కంపెనీలు ఒప్పంద ప త్రాలు ఇచ్చిన తర్వాతే మాత్రమే సాగు చేసుకోవాలని రైతులకు ఇప్పటికే చెప్పామని వెల్లడించారు.

- కొలిక్కిరాని 'మన బడి మన భవిష్యత్' నిర్మాణాలు
- 18 నెలలుగా పాఠశాలల్లో ఎక్కడి నిర్మాణాలు అక్కడే
- రూ.400 కోట్ల పనులు పెండింగ్.. వేధిస్తున్న గదుల కొరత

పేరు మార్చారు.. పనులు మరిచారు



చీరాల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం నాడు నేడు అంటూ పాఠశాలల్లో భవన నిర్మాణాలు చేపట్టి అసంపూర్తిగా వదిలేసింది. కూటమి ప్రభుత్వం నాడు నేడు పేరును 'మన బడి మన భవిష్యత్' అని మార్చింది. అయితే పేరు మార్చిన ప్రభుత్వం 18 నెలలుగా పాఠశాలల్లో పనులను పట్టించుకోలేదు. దీంతో గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలోని అనేక పాఠశాలల్లో తరగతి గదుల సమస్యతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. వరండాల్లో, చెట్ల కింద బోధనలతో ఉపాధ్యాయులు సరిపెడుతున్నారు. వర్షాలు, ఎండల సమయాల్లో వారి ఇబ్బందులు చెప్పనలవికాకుండా ఉంటున్నాయి. అయినా అధికారులు, పాలకులు అసంపూర్తి నిర్మాణాలపై దృష్టి సారించడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పనులు ఎప్పటికి పూర్తి అవుతాయో తరగతి గదులు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయో తెలియక ఉపాధ్యాయులు, విద్యార్థులు మదన పడుతున్నారు. నాడు నేడు పేరుతో గత ప్రభుత్వం రెండు దశల్లో రూ.600 కోట్లకుపైగా నిధులు వెచ్చించి పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టింది. ఐదేళ్ల పనులు సక్రమంగా జరగలేదు. దీంతో ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా రూ.400 కోట్లకుపైగా నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్నాయి. దాదాపు 450పైగా ఉన్నత పాఠశాలల్లో 70శాతానికిపైగా నిర్మాణాలు జరిగాయి. అయితే వాటికి ప్రస్తుత ప్రభుత్వం నిధులు (మిగతా 6లో)

వైభవంగా కోటి కుంకుమార్చన



ప్రత్యేకంగా అలంకరించిన శ్రీగంగా పర్వతవర్ధిని సమేత శ్రీరామలింగేశ్వరస్వామి

బాపట్ల, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎస్ఎన్‌పీ అగ్రహారంలో వేంచేసియున్న గంగా పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి దేవాలయం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం 500 మంది మహిళలతో కోటి కుంకుమార్చన వైభవంగా నిర్వహించారు. ఉదయం శత చండీయాగం, మహా రుద్రయాగంలో 363 రుద్ర మంత్రంతో అభిషేకం చేశారు. అనంతరం అవధాన సరస్వతీ డాక్టర్ తాతా సందీప్‌శర్మ ప్రవచనం ఏర్పాటు చేశారు. సాయంత్రం పద్మశ్రీ గరికపాటి నరసింహారావు ప్రవచనం జరిగింది. బ్రహ్మశ్రీ తాళ్ళపాక మణికంఠ శివాచార్యస్వామి యాజ్ఞిక పర్యవేక్షణలో ఆలయ అర్చకులు కొల్లిపర ప్రసాద్‌స్వామి, గూడూరు చిట్టిబాబు, సాయివెంకట్, పంగులూరి కౌండిన్య, నెమలికంటి హనుమంతరావు సహకారంతో ధర్మకర్త ఆదూరి హరినారాయణ, వేలాది మంది భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులకు మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్న సంతర్పణ చేశారు.



కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

సత్య సాయిబాబా భక్తులకు శుభవార్త

- ఆ రైళ్లు గుంటూరు, నరసరావుపేటలో నిలుపుదల

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

6

కొరత ఉన్నా.. కోరుకున్న డిప్యూటేషన్

- జిల్లా కార్యాలయాల్లో పాతుకుపోతున్న ఉపాధ్యాయులు

8

దేవదాయశాఖ అలర్ట్

- నేడు కార్తిక పౌర్ణమి
- కాశీబుగ్గలో ఘటనతో శైవక్షేత్రాల్లో ముందస్తు జాగ్రత్తలు

వాటర్ గ్రిడ్.. వచ్చేనా?

- కొన్నేళ్లుగా ఊరిస్తోన్న ప్రాజెక్టు
- గుంటూరు, బాపట్లకు రూ.7496 కోట్లతో ప్రతిపాదన
- కేంద్రం కనికరిస్తే జిల్లావాసుల నీటి కష్టాలు తప్పినట్లే



వాటర్ గ్రిడ్ నమూనా

బాపట్ల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): భూగర్భ జలాలు తాగేందుకు అను వుగా ఉండటంలేదు.. కాల్వల్లో పారుదలయ్యే నీరు కలుషితమవు తున్నాయి.. ఈ పరిస్థితుల్లో ప్రజలకు సురక్షిత నీరు అందించేందుకు వాటర్‌గ్రిడ్ కేంద్ర ప్రభు త్వం ప్రతిపాదించింది. అయితే గుంటూరు, బాపట్ల జిల్లావాసులకు వాటర్‌గ్రిడ్ మంజూరు కావడంలేదు. ఈ పరిస్థితుల్లో గత కొన్నేళ్లుగా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారుల నోట వింటున్న వాటర్ గ్రిడ్ ప్రతిపాదన మళ్లీ తెర పైకి వచ్చింది. గుంటూరు, బాపట్ల జిల్లాలతో కలి పి గ్రామీణ నీటి సరఫరా విభాగం ప్రతిపాద నలు సిద్ధం చేసింది. నాగార్జునసాగర్ డ్యాం, ప్రకాశం బ్యారేజ్ వద్ద అందుబాటులో ఉన్న ఉపరితల నీటిని పైపులైన్ల ద్వారా గ్రిడ్‌కు తరలించి శుద్ధి చేసి సురక్షితమైన తాగునీటిని గ్రామాలకు సరఫరా చేయడమే ప్రాజెక్టు లక్ష్యం. ఇటీవల సముద్ర జలాలు బాపట్ల, కృష్ణానది తీర ప్రాంతాల్లోని భూముల్లోకి చొచ్చుకు రావడంతో భూగర్భ నీరు ఉప్పుగా మారి తాగేందుకు ఉపయోగపడటం లేదు. ఈ నేపథ్యంలో వాటర్ గ్రిడ్‌ను గుంటూరు, బాపట్ల జిల్లాలోని కొన్ని గ్రామాలను కలిపి ఏర్పాటు చేయాలని అధికా రులు భావిస్తున్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు తొలిసారి ఈ వాట ర్‌గ్రిడ్ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అయితే ఇది కార్యరూపం దాల్చలేదు. అప్పట్లో రూ.900 కోట్లు అయితే ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తం గా గ్రిడ్ ఏర్పాటు చేయొచ్చని అంచనా వేశారు. ఆ తర్వాత రూ.1600 కోట్లకు గ్రిడ్ అంచనాలు చేరుకున్నాయి. తాజాగా రూ.7496 కోట్లు అవసర మని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు. జలజీవన్ మిషన్ లాంటి స్కీమ్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నిధులు మం జూరు చేస్తే తప్ప ఈ ప్రతిపాదనలు ముందుకు కదలవు. గుంటూరు, బాపట్ల జిల్లాల మీదగా ప్రవహిస్తున్న కృష్ణా నదిలో వరదలతో నీరంతా కడలి పాలౌతున్నది. ఆ నీటిలో నాలుగైదు శాతం ఒడిసి పట్టినా అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయొచ్చు. వేల కోట్ల ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో చూడాలి.

ఆంధ్రజ్యోతి అందిస్తుంది

అద్భుతమైన ఉద్యోగ అవకాశం



మంచి వాక్చాతుర్యము, కృషి, పట్టుదల,ఆసక్తి, ఉత్సాహము, ఓర్పు నేర్పులతో ఎదుటి వారిని మెప్పించి ఒప్పించి

అడ్వర్‌టైజ్‌మెంట్స్ సేకరించే సమర్థులకు అవకాశం

రిప్రజంటేటివ్స్ * Males Only

విద్యార్హత : Inter / Degree

వయస్సు : 22 సం॥ నుండి 35 సం॥ల మధ్య

అనుభవం : తెలుగులో చక్కగా మాట్లాడటం, చదవటంతో పాటు ఇంగ్లీషు భాష పై అవగాహన ఉంటే చాలు.

పనిచేయవలసిన కేంద్రాలు : గుంటూరు సిటీ, బాపట్ల, రేపల్లె

ఆసక్తి కలవారు పూర్తి వివరములతో కూడిన బయోడేటాను bm.gnt@andhrajyothy.com కు మెయిల్ పంపవచ్చును.

(నేరుగా సంప్రదించదలచిన వారు 7-11-2025 న ఈ దిగువ అడ్రస్‌లో 11 AM to 1 PM లోపు సంప్రదించవచ్చు.)

ఆంధ్రజ్యోతి, 4/1 బ్రాడీపేట, 3వ అంతస్తు, రఘుమాన్షన్స్, గుంటూరు.

అమెరికాకు.. పల్నాడు చిన్నారి

● జిల్లాలో మొదటి విదేశీ దత్తత ● అమెరికన్లతో మాట్లాడిన కలెక్టర్


చిన్నారి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట రూరల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సంరక్షణలో ఉన్న అమర ప్రగతి అనే ఏడాది వయస్సున్న పాప ను అమెరికాలోని ఇల్లినోయిస్‌కు చెందిన బ్రాడెన్ రీజ్ వెబ్ దత్తత తీసు కున్నారు. ఇందుకు కేరిం గ్ పోర్టల్‌లో వారు దరఖాస్తు చేసుకుని.. సెంట్రల్ అడాప్షన్ రిసోర్స్ అథారిటీ ద్వారా అనుమతి పొందారు. దత్తత తల్లిదండ్రులతో ఆన్‌లైన్‌లో కలెక్టర్ కృతికా శుక్లా మంగళవారం మాట్లాడారు. విభిన్న ప్రతిభావంతురాలైన పాపను దత్తత తీసుకోవడంలో.. వారి అభిప్రాయం, సంసిద్ధత గురించి తెలుసుకున్నారు. జన్మనిచ్చిన బిడ్డతో సమానంగా పాపపై శ్రద్ధ చూపాలని కోరారు. దత్తత తల్లిదండ్రులు కూడా పాప విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని హామీ ఇచ్చారు. చిన్నారికి చికిత్స కూడా అందిస్తామని చెప్పారు. ఇది పల్నాడు జిల్లా ఏర్పాటు అయిన తర్వాత మొదటి(ఇంటర్ కంట్రీ అడాప్షన్)విదేశీ దత్తత.

9న బీసీ సంక్షేమ సంఘం విస్తృత సమావేశం

● రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు


మాట్లాడుతున్న కేసన శంకరరావు

గుంటూరు, నవంబరు4 (ఆంధ్రజ్యోతి): బీసీలకు రక్షణ చట్టంతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లోపే ఓబీసీ కులగణన పూర్తి చేయాలన్న డిమాండ్‌లపై ఈ నెల 9న విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం నిర్వహించనున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు తెలిపారు. గుంటూరు చుట్టుగుంట సెంటర్‌లోని సంఘం కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జనగణనతో పాటే సమగ్ర కుల గణనను శాస్త్రీయంగా నిర్వహించి, ఆపై జనాభా దామాషా మేరకు బీసీల రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు చేయాలని కోరారు. విస్తృత సమావేశం బీసీల అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానాలైన చట్టసభలలో 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటే.. కుల గణన తప్పనిసరన్నారు. బీసీ రిజర్వేషన్లలో కూడా అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం జరగాలంటే ఏబీసీడీలుగా వర్గీకరించాల్సి ఉందన్నారు. సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూ ఓబీసీ సబ్ ప్లాన్ రూపొందించి, ఈ మేరకు బడ్జెట్లో కేటాయింపులు జరిపి ప్రత్యేక నోడల్ ఏజెన్సీ ద్వారా సక్రమంగా అమలు జరపాలన్నారు. సమావేశానికి అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం నేతలు కన్నా మాస్టర్, పారేపల్లి మహేష్, కోలా అశోక్, కోలా మణికంఠ, భాస్కర్ తదితరులున్నారు.

ఘన వారసత్వ బాధ్యత మీదే

● జింకానా అధ్యక్షుడు రామకోటేశ్వరరావు ● వైద్య కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు


ప్రసంగిస్తున్న జింకానా అధ్యక్షుడు కోయ రామకోటేశ్వరరావు

గుంటూరు మెడికల్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): ఖండాంతర ఖ్యాతి గాంచిన గుంటూరు వైద్య కళాశాల ఘనమైన వారసత్వాన్ని కొనసాగించాల్సిన బాధ్యత నేటి తరం వైద్య విద్యార్థులపై ఉందని గుంటూరు వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం, ఉత్తర అమెరికా (జింకానా) అధ్యక్షుడు, హిమటాలజిస్ట్ డాక్టర్ కోయ రామ కోటేశ్వర రావు పిలుపునిచ్చారు. ఎందరో గొప్ప వైద్యులను సమాజానికి అందించిన గుంటూరు వైద్య కళాశాలలో మెడిసిన్ చదవడం అదృష్టంగా భావించాలని ఆయన ఉద్బోధించారు. మంగళవారం వైద్య కళాశాల జింకానా ఆడిటోరియంలో జరిగిన 2025వ బ్యాచ్ మెడిసిన్ విద్యార్థుల ఫ్రెషర్స్ డే ఇగ్నైటో -25 వేడుక, వైట్ కోట్ సెర్మనీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా ఆయా ప్రాంతాల్లో తెలుగు వైద్యులు, ముఖ్యంగా గుంటూరు వైద్య కళాశాలకు చెందిన పూర్వ విద్యార్థులు కనిపిస్తారని డాక్టర్ రామకోటేశ్వరరావు పేర్కొన్నారు. ఇదే రీతిలో ప్రస్తుత విద్యార్థులు కూడా చక్కటి వైద్యులుగా ఎదిగి జీవితంలో ఉన్నత స్థాయి చేరాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్‌వీ సుందరా చారీ మాట్లాడుతూ రోగుల పట్ల సానుభూతితో, ప్రేమతో వ్యవహరించాలని విద్యార్థులను కోరారు. నేడు వైద్యుడికి, రోగి మధ్య డబ్బులు, వైద్య పరికరాలు అడ్డంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సమగ్రాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి మాట్లాడుతూ వైద్యుడుగా ఎదగటం గొప్ప కాదని, మంచి వైద్యుడు గా గుర్తింపు పొందడం కష్టమన్నారు. అనంతరం జింకానా వితరణతో.. ఈ బ్యాచ్‌కు చెందిన 250 మంది వైద్య విద్యార్థులకు యాప్రాన్ (తెల్లకోటు), ఐడీ కార్డులను అందజేశారు. వైద్య వృత్తి ధర్మానికి కట్టుబడి ఉంటామని ప్రిన్సిపాల్ సుందరాచారీ, విద్యార్థుల తో హిపోక్రాటిక్ ఓత్ చేయించారు. అనంతరం వైద్యులు, వైద్య విద్యా ర్థులకు జింకానా అవార్డులను ప్రదానం చేశారు. డాక్టర్ తుమ్మల రామబ్రహ్మం రీసెర్చ్ అవార్డు కింద ప్రభుత్వాస్పత్రి, వైద్య కళాశాల ల్లో వివిధ విభాగాల్లో వైద్య పరిశోధనలు చేసి పరిశోధన పత్రాలను వెలువరించిన డాక్టర్ సుమిత శంకర్ (ప్లాస్టిక్ సర్జరీ), డాక్టర్ కాత్యాయిని (మైక్రోబయాలజీ), డాక్టర్ రు.లక్ష్మీ (డెర్మటాలజీ), డాక్టర్ సాయికిరణ్ (సైకియాట్రి), డాక్టర్ ఎల్‌జే సంధ్యావళికి (ఆప్తమాలజీ) రీసెర్చ్ అవార్డులను అందజేశారు. పలువురికి పలు మెరిట్ అవార్డుల ను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జీఎంసీ వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ బి.శ్రీధర్ (అడ్మినిస్ట్రేషన్), డాక్టర్ బి.మాధవి (అకడమిక్), జింకానా చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.బాల భాస్కరరావు, కో-ఆర్డినేటర్ డాక్టర్ పీవీ హనుమంతరావు, కరణం రాజారావు, పలు విభాగాధిపతులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడికి రిమాండ్

విజయపురిసౌత్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): గత శుక్రవారం మాచర్ల మండలం చింతలతండా వద్ద గొర్రెల కాపరి జగ్గప్పల సాయిపై రాయితో దాడి చేసి.. హత్య చేసి పరారైన రమావత్ బుద్దానాయక్‌ను మంగళవారం విజయపురిసౌత్ ఎస్‌ఐ అశోక్ అరెస్ట్ చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపరుచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించినట్లు తెలిపారు. అలాగే గత సోమవారం హస్నాబాద్ తండాలో నాటుసారా కాస్తున్న నిందితుడు బాలు నాయక్ కూడా న్యాయమూర్తి రిమాండ్ విధించారని ఎస్‌ఐ అశోక్ ఈ సందర్భంగా తెలిపారు.

పారిశ్రామిక వేత్తలుగా మహిళలు ఎదగాలి


శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి వీసీ గంగాధరరావు

ఏఎన్‌యూ, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని, పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఏఎన్‌యూ వీసీ ఆచార్య గంగాధరరావు ఆకాంక్షించారు. వర్సిటీలో కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఆధ్వర్యంలో గుంటూరు రూరల్ అడవి తక్కెళ్లపాడు గ్రామం సుందరయ్య కాలనీలోని 45 మంది మహిళలకు ఫినాయిల్, పెయిన్ బామ్, డిటర్జెంట్ తయారీపై ఒక రోజు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథి వీసీ మాట్లాడుతూ ఇలాంటి శిక్షణ శిబిరాలను మహిళలు అందిపుచ్చుకోవాలన్నారు. సీఎస్ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.బబిత అధ్యక్షత వహించారు. కార్పొరేటర్ స్మిత పద్మజా, సీఎస్ఆర్ సీనియర్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం.వెంకటరమణ, సుందరయ్య కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు భార్గవి, శిక్షకురాలు ఎం.విజయలక్ష్మి, ఆచార్య పి.శంకర పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో హోమ్ నీడ్స్‌పై ఉచిత శిక్షణ

ఆకట్టుకున్న చిత్ర ప్రదర్శన

ఏఎన్‌యూలోని బ్యాచ్‌లర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ చివరి సంవత్సర విద్యార్థుల కళా నైపుణ్యాలు ఆకట్టుకున్నాయి. మంగళవారం విద్యార్థుల చిత్ర కళా ప్రదర్శనను ఇన్‌చార్జి వీసీ, రిజిస్ట్రార్ కె.గంగాధర రావు, జి.సింహాచలం ప్రారంభించారు. ఆచార్య ఎం.సురేష్ కుమార్ గౌరవ అతిథిగా పాల్గొని విద్యార్థుల కళా నైపుణ్యాన్ని ప్రశంసించారు. ఆర్కిటెక్చర్ విభాగాధిపతి నిరుపమ, పలువురు ఆచార్యులు విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు జి.అనిల్ మనోహర్, సీహెచ్. హెలీనా, ఎం.సునీత, పి.సాగరిక, డి.నితిన్ ప్రైస్, ఎం.గణేష్ చిత్ర ప్రదర్శనలు ప్రశంసలు అందుకున్నాయి. ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సురేష్‌కుమార్ పాల్గొన్నారు. మూడు రోజులపాటు విద్యార్థుల చిత్ర కళా ఎగ్జిబిషన్ ఉంటుంది.

పీజీ పరీక్ష ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ ఈ ఏడాది నిర్వహించిన ఎంబీఏ హాస్పిటల్ మేనేజ్‌మెంట్, ఎంకామ్ రెండవ సెమిస్టర్, బీఈడీ నాలుగు, మొదటి, ఎమ్మెస్సీ ఫుడ్ సైన్స్, నానో టెక్నాలజీ నాలుగు, ఆరవ సెమిస్టర్లు, రీవాల్యూయేషన్ పరీక్ష ఫలితాలను మంగళవారం శివప్రసాద్‌రావు విడుదల చేశారు. పరీక్ష ఫలితాలను ఏఎన్‌యూ వెబ్‌సైట్‌లో పొందు పరిచామన్నారు.

రైతుల పేరుతో జగన్ నాటకాలు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబరు4 (ఆంధ్రజ్యోతి): అధికారంలో ఉన్నప్పుడు రైతు సంక్షేమానికి మంగళం పాడి నేడు జగన్ రాజకీయ విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మంగళవారం విమర్శించారు. రైతులు నష్టపోయారని గొంతు చించుకుంటున్న జగన్ ముందు తన ప్రభుత్వ హయాంలో సంభవించిన విపత్తుల నష్టానికి ఎంతమేర రైతులకు సాయం చేశారు.. ఎన్ని కుటుంబాలను ఆదుకున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులను ఆందోళనకు గురిచేసి, వారిని రెచ్చగొట్టాలన్నదే జగన్ కుట్రపూరిత ఆలోచన అని పేర్కొన్నారు. తుఫాన్ల నష్టం కంటే పరామర్శల పేరుతో జగనే ఎక్కువ నష్టం చేస్తున్నారంటూ రైతులు వాపోతున్నారని దుయ్యబట్టారు. ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు పెట్టించలేని నాయకుడు తమకేం మేలు చేస్తాడని అభిప్రాయపడుతున్నదని తెలిపారు.

ముగిసిన బిలియర్డ్స్ అండ్ స్నూకర్ పోటీలు

● విజేతగా శుభ శర్మ, రన్నర్ శంకర్‌రావు


విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న డీఎస్‌డీవో అఫ్రోజ్‌ఖాన్

గుంటూరు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): గుంటూరులోని ఎల్‌వీఆర్ క్లబ్‌లో 13 రోజులుగా జరుగుతున్న ఏపీ స్టేట్ బిలియర్డ్స్ అండ్ స్నూకర్ ర్యాంకింగ్ పోటీల్లో స్నూకర్‌లో కాకినాడకు చెందిన శుభశర్మ విజేతగా నిలిచారు. ఎల్‌వీఆర్ అండ్ సన్స్ క్లబ్ క్రీడాకారుడు ఎస్. శంకర్రావు రన్నర్‌గా, తృతీయ స్థానంలో విజయవాడకు చెందిన పి.కిషోర్ నిలిచారు. బహుమతి ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పఠాన్ అఫ్రోజ్‌ఖాన్ విచ్చేసి విజేతలకు బహుమతులను అందజేశారు. బిలియర్డ్స్ అండ్ స్నూకర్ క్రీడకు స్పోర్ట్స్ అథారిటీ సహాయ సహకార ఎల్లప్పుడు అందిస్తుందని తెలిపారు. సభలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మైనేని బ్రహ్మేశ్వరరావు, యాగంటి దుర్గారావు, ఉపాధ్యక్షుడు వణుకూరి శ్రీనివాసరెడ్డి, సంయుక్త కార్యదర్శి కొండ్రకుంట శ్రీనివాసరావు, కోశాధికారి ఏల్చూరి వెంకటేశ్వర్లు, క్లబ్ ప్రతినిధులు శ్రీకాంత్, వెంకటేశ్వరరావు, శివాజి తదితరులు పాల్గొన్నారు. పోటీల నిర్వాహ కార్యదర్శి పులివర్తి వెంకటేశ్వరరావు (అజార్) మాట్లాడుతూ.. ఈ పోటీల్లో 270 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, విజేతలకు రూ.1.35 లక్షల నగదు బహుమతి అందజేసినట్లు తెలిపారు. సంఘం కార్యదర్శి సుశీల్, పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్చారు.. పనులు మరిచారు

(5వ పేజీ తరువాయి)

చెల్లించలేదు. ఆయా భవనాలు పూర్తి అయితే తరగతి గదుల కొరత తీరుతుందని ప్రధానోపాధ్యాయులు చెబుతు న్నారు. గుంటూరులోని ఏటి అగ్రహారం, పట్టా భిపురం, కేవీపీ కాలనీ, ఎన్జీవో కాలనీతోపాటు మండల పరిధిలోని లాలుపురం, నల్లపాడు, ఓబులునాయుడు పాలెం, వెంగళాయపాలెం, అంకిరెడ్డిపాలెం, ఏటుకూరు గ్రామాలతో పాటు పల్నాడు, బాపట్ల జిల్లాలో అనేక పాఠశాలల్లో అసంపూర్తి భవనాలు దర్శనమిస్తున్నాయి.

కొలిక్కిరాని విచారణ

గత ప్రభుత్వం నాడునేడు పేరుతో తల్లిదండ్రుల కమిటీలకు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. పేరుకు తల్లిదండ్రుల కమిటీ ఉన్నా దాని వెనుక మాత్రం వైసీపీ అనుచరగణమే ఉంటూ నిర్మాణాలు చేపట్టింది. నాణ్యతా లోపంతోపాటు నిర్మా ణాల విషయంలో అనేక ఆరోపణలు వచ్చాయి. దీంతో కూట మి ప్రభుత్వం ఆయా పనులపై విచారణ చేపట్టాలని నిర్ణయిం చింది. అయితే ఈ విచారణ ఎంతవరకు వచ్చిందో కూడా అర్థం కావడం లేదని ఉపాధ్యాయులు తెలిపారు.

కొనుగోళ్లు.. కంటితుడుపే

(5వ పేజీ తరువాయి)


మంత్రుల వద్ద గోడు వెళ్లబోసుకుంటున్న రైతులు(ఫైల్ ఫొటో)

విజ్ఞప్తుల మేరకు అక్టోబరు 15 వరకు కొనుగోళ్లు చేపడతామని మార్క్‌ఫెడ్ తెలిపింది. తర్వాత ఆ గడువును మరో పది రోజులు పొడిగించి గత నెల 25 వరకు కేంద్రాల ద్వారా బర్లీ సేకరణ జరుపుతామని అధికారులు ప్రకటించారు. అయితే గడువు పెంపుకాలంలో నాలుగు జిల్లాల పరిధిలో మూడు కొనుగోలు కేంద్రాల ద్వారా బర్లీ సేకరణ చేపట్టామని యంత్రాంగం చెబుతోంది. కానీ ఇవన్నీ ఉత్తమాటలేనని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియజేస్తున్నాయి. తాజాగా విరుచుకుపడిన భారీ వర్షం ధాటికి బర్లీ పొగాకు బేళ్ల కిందకు వాన నీరు చేరి రోజుల తరబడి నిల్వ ఉండడంతో రైతుల ఆవేదనకు అంతేలేకుండా పోయింది. బర్లీ కొనుగోళ్లకు సంబంధించి 16,739 మంది రైతులు నమోదు చేసుకుంటే కేంద్రాలు మూసివేసే నాటికి 11,985 మంది రైతుల నుంచే బర్లీ కొనుగోలు చేశారు. ప్రభుత్వం కేటాయించిన నిధుల్లో ఇంకా రూ.136 కోట్ల మిగులు ఉన్నట్లు అధికారికంగానే తెలుస్తోంది. బర్లీ కొనుగోళ్లకు రూ.273 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం గతంలో ప్రకటించింది. ఇప్పటి వరకు జరిపిన కొనుగోళ్లకు సంబంధించి రూ.102 కోట్లు చెల్లించగా, ఇంకా రూ.35 కోట్ల వరకు పెండింగ్ ఉన్నట్లు మార్క్‌ఫెడ్ అధికారులు చెబుతున్నారు.

ఆదుకుంటామని మంత్రుల హామీ..

తుఫాన్ నష్టాన్ని పరిశీలించడానికి మంత్రులు పార్థసారథి, రవికుమార్‌లతో పాటు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు పర్చూరు నియోజకవర్గ పరిధిలో ఇటీవల జరిపిన క్షేత్రస్థాయిలో పర్యటనలో తమ ఇక్కట్లను బర్లీ రైతులు వారి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రాల ద్వారా బర్లీ కొనకపోతే తాము నిండా మునగడం ఖాయమని ఆవేదన వ్యక్తం చేయగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. దీనినిబట్టి రైతుల వద్ద ఇంకా పెద్దఎత్తున బర్లీ నిల్వలు ఉన్నాయని ప్రత్యక్షంగా తెలుస్తోంది. కానీ కొనుగోళ్లపై మార్క్‌ఫెడ్ పొంతనలేని సమాధానాలు చెప్పడం వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసమేనని అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది

తాజా ప్రతిపాదనలు..

20,000 క్వింటాళ్ల బర్లీ పొగాకు సేకరణకు అనుమతివ్వాలనే ప్రతిపాదనలను అధికారులు ఈ నెల 1న మార్క్‌ఫెడ్‌కు పంపినట్లు సమాచారం. అక్టోబరు 25తో కేంద్రాలను మూసేసిన సంగతి తెలిసిందే. గడువు పెంచి 9,000 క్వింటాళ్లలోపుతో సరిపెట్టిన మార్క్‌ఫెడ్, ఇప్పుడు అదనంగా ప్రతిపాదనలు పంపడంపై రైతుల్లో నమ్మకం కుదరడం లేదు.

సత్య సాయిబాబా భక్తులకు శుభవార్త

● ఆ రైళ్లు గుంటూరు, నరసరావుపేటలో నిలుపుదల

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గుంటూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఈస్టుకోస్టు రైల్వే ప్రకటించిన ప్రత్యేక రైళ్లన్నింటికి గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం రోడ్డు స్టేషన్లలో నిలుపుదల సౌకర్యాన్ని కల్పించింది. తొలుత ప్రకటించిన ఈ రైళ్ల టైంటేబుల్‌లో గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం రోడ్డుకు హాల్టింగ్ ఇవ్వలేదు. దీనిపై మంగళవారం ఆంధ్రజ్యోతిలో గుంటూరులో సాయి భక్తులు లేరా అనే శీర్షికతో కథనాన్ని ప్రచురించింది. ఇదే విషయాన్ని గుంటూరు రైల్వే యూజర్స్ అసోసియేషన్ దక్షిణ మధ్య రైల్వేకు నివేదించింది. దీనిపై ఎస్‌సీఆర్ స్పందించి ఈస్టుకోస్టు రైల్వేకు లేఖ రాయడంతో వెనువెంటనే హాల్టింగ్ కల్పిస్తూ కొత్త టైంటేబుల్‌ని ప్రకటించింది. ఈ మేరకు ఈస్టుకోస్టు రైల్వే చీఫ్ ప్యాసింజర్ ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజర్ దిబ్యన్‌జన్‌రాయ్ మంగళవారం సాయంత్రం సమాచారం ఇచ్చారు.

● అరకు - యల్హాంక స్పెషల్స్‌కు నరసరావుపేట, మార్కాపురం రోడ్డులో నిలుపుదల కల్పించింది.

● శ్రీకాకుళం రోడ్డు - బెంగుళూరు స్పెషల్స్‌కు గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం రోడ్డులో హాల్టింగ్ ఇచ్చారు.

● భువనేశ్వర్ - బెంగళూరు కంటోన్మెంట్ - బెంగళూరు టీవోడీ స్పెషల్‌కు అనకాపల్లి, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం రోడ్డులో స్టాపేజీ కల్పించారు.

● సంబల్‌పూర్ - బెంగళూరు కంటోన్మెంట్ - సంబల్‌పూర్ టీవోడీ స్పెషల్స్‌కి కూడా అనకాపల్లి, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం రోడ్డులో హాల్టింగ్ సదుపాయాన్ని కల్పించారు.

● కటక్ - బెంగళూరు కంటోన్మెంట్ - కటక్ టీవోడీ స్పెషల్స్‌కి అనకాపల్లి, గుంటూరు, నరసరావుపేట, మార్కాపురం రోడ్డులో నిలుపుదల కల్పించారు.

బియ్యం వ్యాపారిపై దోపిడీకి యత్నం

తెనాలి క్రైం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): బియ్యం వ్యాపారిపై తెనాలి రైల్వేస్టేషన్ వద్ద దోపిడీ యత్నం జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు.. రేపల్లెకు చెందిన బియ్యం వ్యాపారి ఎస్.శివ రోజు వ్యాపారం నిమిత్తం రేపల్లె నుంచి తెనాలి వస్తుంటాడు. మంగళవారం ఉదయం ఒకటవ ప్లాట్ ఫాం చివరి నుంచి అతను బయటకు వస్తుండగా ఓ యువకుడు అడ్డగించాడు. తను ఆర్పీఎఫ్ కానిస్టేబుల్‌నని బ్యాగ్‌లో ఏముందో చూపించాలంటూ దబాయించాడు. దీంతో గుర్తింపు కార్డు చూపించాలని వ్యాపారి అడుగగా బ్యాగు లాక్కెళ్లడానికి దుండగుడు యత్నించాడు. ఇంతలో ఇతర ప్రయాణికులు అక్కడికి చేరడంతో ఆ యువకుడు బ్యాగు వదిలి అప్పటికే సిద్ధంగా ఇద్దరు యువకులతో ఉన్న బైక్ ఎక్కి పరారయ్యాడు. రైల్వేస్టేషన్ పరిసరాల్లో ఇలాంటి ఘటనలు పరిపాటిగా మారాయి. సరైన పోలీసు నిఘా లోపించడంతో ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.75 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	132, 141, 152
చికెన్ విత్ స్కిన్(కిలో)	252.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	262.00

44,948 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు మంగళవారం 46,472 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 44,948 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 9,358 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			ఆర్మూరు	10000	12700
334	10000	15000	ఏసీ కామన్ వెరైటీ		
నెంబరు. 5	10000	14500	334	10500	15200
273	----	----	నెంబరు. 5	10000	14300
341	10000	16000	273	----	----
4884	----	----	341	10000	16300
సూపర్ 10	----	----	4884	11000	14000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	15300	తేజ	10000	15400
షార్క్-1	----	----	బ్యాడిగి	10000	15800
బ్యాడిగి	10500	16000	దేవనూరు డీలక్స్	10500	15200
దేవనూరు డీలక్స్	10000	15000	తాలుకాయలు	5000	8000

ఫారం నెం-1

బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (బావుడా), బాపట్ల

బాపట్ల పురపాలక సంఘము జి.ఐ.యస్ డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాను యొక్క ప్రకటన - అభ్యంతరములు మరియు సలహాలు కోరడమైనది

ఆర్.ఓ.సి.నెం.176/2025/BAUDA తేది : 04-11-2025

(ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చట్టము, 2016 నందలి సెక్షన్ 12(1) మరియు ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూల్స్ 2018 నందలి రూలు 16(3) ననుసరించి ఈ నోటీసు జారీ చేయడమైనది).

1. ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా ఈ క్రింది షెడ్యూలులో తెలిపిన ప్రాంతములతో కూడియున్న బాపట్ల పురపాలక సంఘము ప్రాంతమునకు మరియు శివారు ప్రాంతములతో కలిపి 116.681 చ.కి.మీ.లు విస్తీర్ణము గల ప్లానింగ్ పరిధినకు ఎ.పి.టి.పి చట్టం-1920 నందలి సెక్షన్ 25(1) ప్రకారము ముసాయిదా మాస్టర్ ప్లాను తయారు చేయబడినది. సదరు పరిధి జి.ఒ.ఎం.ఎస్.నెం. 161 ఎం.ఎ & యు.డి తేది: 17.01.2022 ప్రకారముగా బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, బాపట్ల పరిధిలోనికి విలీనం అయినందున ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చట్టము, 2016 నందలి సెక్షన్ 12 (1) మరియు ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ రీజియన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ రూల్సు, 2018 నందలి రూలు 16(3) ననుసరించి ప్రచురించమైనది.
2. సదరు ప్రతిపాదనలను తెలియచేయుచూ తయారు చేయబడిన సదరు ముసాయిదా మాస్టర్ ప్లానను శ్రీయుత కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయము, బాపట్ల జిల్లా (లేదా) 'బావుడా' కార్యాలయము (లేదా) బాపట్ల పురపాలక సంఘ కార్యాలయము (లేదా) బాపట్ల తహసీల్దార్ కార్యాలయము (లేదా) బాపట్ల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయము మరియు శివారు రెవెన్యూ గ్రామాలు అన్ని కార్యాలయముల నందు ఆఫీసు పని వేళలో 30 రోజులు అనగా 04- 12 2025వ తేదీ వరకు ఉచితముగా తనిఖీ చేసుకొనుటకు ఉంచబడును మరియు పరిశీలన కొరకు పొందుపరచడమైనది.
3. సదరు ముసాయిదా మాస్టర్ ప్లాను నందలి ఏదైనా ప్రతిపాదనపై అభ్యంతరములు (లేదా) సూచనలు చేయు వ్యక్తులెవరైనను వ్రాత పూర్వకముగా వారి యొక్క భూ యాజమాన్య ధృవీకరణ పత్రములతో కార్యాలయమునకు (లేదా) ఈ మెయిల్ : vcbauda@gmail.com & baudabapatla@gmail.com వైస్-చైర్మన్, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, బాపట్ల వారికి (లేదా) ఈ-మెయిల్: commissioner_bpt@yahoo.com ద్వారా కమీషనర్, బాపట్ల పురపాలక సంఘము వారికి ఆఫీసు పని వేళలలో 30రోజులు అనగా 05- 11 -2025 నుండి ది. 04-12-2025 వ తేదిలోగా అందచేయవలెను.

షెడ్యూలు:

ప్రతిపాదిత జి.ఐయస్ ఆధారిత మాస్టర్ ప్లాను, బాపట్ల పురపాలక సంఘము.
1. ప్రస్తుత భూవినియోగ మ్యాపు.
2. ప్రతిపాదిత భూవినియోగ మ్యాపు.

ప్రతిపాదిత భూ వినియోగ మ్యాపు నందు కవర్ చేయబడిన ప్రాంతాలు: బాపట్ల పురపాలక సంఘము, మరుప్రోలువారిపాలెం రెవెన్యూ గ్రామ భాగము, అడివి రెవెన్యూ గ్రామ భాగము, బాపట్ల రెవెన్యూ గ్రామ భాగము, ములపాలెం రెవెన్యూ గ్రామ భాగము, కంకటపాలెం రెవెన్యూ గ్రామ భాగము, జమ్ములపాలెం రెవెన్యూ గ్రామ భాగము, మురుకొండపాడు రెవెన్యూ గ్రామ భాగము, గవినివారిపాలెం రెవెన్యూ గ్రామ భాగము, ఫారెస్ట్ ఏరియా భాగము.

ప్లానింగ్ ఏరియా సరిహద్దులు: తూర్పు : నాగరాజు కాలువ, పేరలి మరియు కర్లపాలెం గ్రామాలు, **పడమర:** ఈపురుపాలెం, గవినివారిపాలెం మరియు వాదరేవు గ్రామాలు, **ఉత్తరం:** మురుకొండపాడు, కంకటపాలెం, జమ్ములపాలెం చెరువు గ్రామాలు, **దక్షిణం:** బంగాళాఖాతం

తేది : 04-11-2025,
స్థలము: బాపట్ల

వైస్ చైర్‌పర్సన్
బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ
బావుడా, బాపట్ల



ఉద్యోగావకాశాలు

➾ గుంటూరులోని కోటక్ మహీంద్రా బ్యాంక్ అనుబంధ సంస్థలో 10th, 50 సం॥పై వయస్సు & డిగ్రీ పూర్తి చేసిన గర్ల్స్ 23 or 28 వయస్సు గల టెలికాలర్స్ కావలెను. సంప్ర॥ 9989909698.
AJG-249299

➾ TATA కంపెనీ లో లైఫ్ & హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీమ్ లీడర్స్ కావలెను. మీ శ్రమకు తగిన ఆదాయం + ఫారిన్ ట్రిప్స్ కలవు. సంప్ర॥ 94908 66938.
AJG-239728

➾ గుంటూరు, మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జీస్, హాస్టల్ ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము : 12,000/- నుండి 15,000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా అర్హతలు : ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు : 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరముల కొరకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్ : 89784 80429
SPA-6232

అమ్మకము

➾ గుంటూరు పండరీపురం 4వలైన్‌లో 30 వేలు అద్దె వచ్చు మూడంతస్తుల ఇండిపెండెంట్ హౌస్ అమ్మకమునకు కలదు. వివరాలకు సంప్రదించగలరు. సెల్ నెంబర్ : 89852 97643
SPA-6230

స్థలం అమ్మకము

➾ ఇండ్ల స్థలాలు అమ్మకం Pasumarru లో బైపాస్ ప్రక్కన మూడు ప్రక్కల Govt రోడ్ల మధ్య 40 ప్లాట్లు వేశాం. సంప్ర॥ 9603054262.
AJG-249300

FLAT FOR SALE

➾ గుంటూరు, గుజ్జనగుండ్ల పెద్ద పలకలూరు రోడ్డు కొంటు ఆఫీసు, Opp. రోడ్డులో సాయి కృష్ణనగర్, 3వలైన్‌లో శ్రీ సాయి కృష్ణ అర్కేడ్‌లో 3BHK ఇండిపెండెంట్ ఫ్లాట్స్ మొత్తం 5.2313Sft తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిష్డ్ ఫ్లాట్ అమ్మబడును. ఫోన్ : 9849470552.
RK-620

గోల్డ్ ఫైనాన్స్

బంగారం కొనబడును

➾ బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-259766


వధువు కావలెను

➾ 30 సంవత్సరాల పురోహితం నెలకు 40,000/- ఆదాయం, విజయవాడ దగ్గర గన్నవరంలో ఎయిర్‌పోర్ట్ దగ్గర రెండు అంతస్తుల బిల్డింగు & స్థిరాస్తి గల వరునకు బ్రాహ్మణ వధువు కావలెను. ఫోన్ : 9908458520
RK-621

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి



సదా మీ సేవలో

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	- 97036 18725
గుంటూరు 2 టౌన్	- 99854 01056
తెనాలి	- 99854 11202
నరసరావుపేట	- 99854 11206
బాపట్ల	- 99663 35084
పిడుగురాళ్ళ	- 93909 05725
మంగళగిరి	- 93986 73618
అమరావతి	- 95027 86195
పొన్నూరు	- 97042 99094
రేపల్లె	- 99854 12254
చిలకలూరిపేట	- 91103 23914
వినుకొండ	- 99662 50266
మాచర్ల	- 88861 19952
సత్తెనపల్లి	- 97048 67908
ప్రత్తిపాడు	- 63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292


టేబుల్ టెన్నీస్ ఆడి ప్రారంభిస్తున్న ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు, ముప్పలనేని శ్రీనివాసరావు, మానం నాగేశ్వరరావు

క్రీడలు మానసిక వికాసానికి దోహదం

● బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షుడు ముప్పలనేని

బాపట్ల, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : క్రీడలు మానసిక వికాసానికి దోహదపడుతాయని బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు తెలిపారు. బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో అచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర్‌కళాశాలల క్రీడా పోటీలలో భాగంగా మంగళవారం టేబుల్ టెన్నీస్ స్త్రీ, పురుషుల విభాగం టోర్నమెంట్‌లను ప్రారంభించారు. ప్రారంభ సభలో ముప్పలనేని మాట్లాడుతూ విశ్వవిద్యాలయం వారు ఇలాంటి విలక్షణమైన క్రీడా పోటీలను కళాశాలలో నిర్వహించటం ముదావహమన్నారు. ఎడ్యుకేషన్ సొసైటీ కార్యదర్శి మానం నాగేశ్వరరావు మాట్లాడుతూ క్రీడా పోటీలను ప్రోత్సహించటానికి ఎడ్యుకేషన్ సొసైటీ ముందుంటుందన్నారు. పురుషుల విభాగంలో గుంటూరు ఆర్‌వీఆర్ అండ్ జేసీ కళాశాల మొదటి స్థానం, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల ద్వితీయ స్థానం, గుంటూరు చిప్స్ తృతీయ స్థానంలో నిలిచాయి. మహిళా విభాగంలో బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల మొదటి స్థానం, గుంటూరు చిప్స్ కళాశాల ద్వితీయస్థానం, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల తృతీయస్థానం కైవశం చేసుకున్నాయి. టోర్నమెంట్ పరిశీలకుడిగా ఏసీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ జిపి ప్రీతమ్, సెలక్షన్‌కమిటీ మెంబర్స్‌గా డాక్టర్ అరుణ సుజాత, డాక్టర్ ఎం.శివరామకృష్ణ వ్యవహరించారు. పోటీలకు సహకరించిన ఎడ్యుకేషన్ సొసైటీ యజమాన్యానికి పీడీ డాక్టర్ వి.మల్లికార్జునరావు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎడ్యుకేషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు పారేపల్లి చంద్రశేఖర్, కోశాధికారి కోటా వీరబ్రహ్మం, ప్రిన్సిపాల్ డాక్టర్ రమాదేవి పాల్గొన్నారు.

సైన్స్ డ్రామా పోటీలలో గుళ్ళపల్లి హైస్కూల్ విజేత

బాపట్ల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : దక్షిణ భారత స్థాయి విశ్వేశ్వరయ్య మ్యూజియం బెంగుళూరు వారు నిర్వహించిన సైన్స్ డ్రామా జిల్లా స్థాయి పోటీలలో చెరుకుపల్లి మండలం గుళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచారు. బాపట్ల పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన ఈ పోటీలలో భట్టిప్రోలు టిఎమ్‌రావు హైస్కూల్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. ప్రథమస్థానంలో గెలుపొందిన విద్యార్థులు ఈనెల 6, 7 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.పురుషోత్తం తెలిపారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో నిజాంపట్నం ఎంఈవో శేషుగోపాలం, న్యాయనిర్ణేతలు పి.శ్రీమన్నారాయణ, కేవై రాజకుమారి, జిల్లా సైన్స్ అధికారి మహ్మద్ సాదిక్ పాల్గొన్నారు.


గుళ్ళపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులతో డీఈవో ఎస్.పురుషోత్తం

మురుగుశుద్ధి వాహనాల సరఫరాకు దరఖాస్తుల ఆహ్వానం

బాపట్ల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లాకు ప్రభుత్వం కేటాయించిన మురుగుశుద్ధి వాహనాలను సరఫరా చేసేందుకు సఫాయి, కర్మచారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఎస్సీ కార్పొరేషన్ జిల్లా ఈడీ కె.అర్జున్ నాయక్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సఫాయికర్మచారి వృత్తి చేస్తున్న ఐదుగురు సభ్యులు గ్రూప్‌గా ఏర్పడి సంబంధిత కమిషనర్‌లను కలిసి వారి ద్వారా ఈనెల 15లోపు దరఖాస్తులను ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయానికి పంపాలన్నారు.

'జోగి' పాపాలు పండే సిట్ అరెస్టు చేసింది : కొల్లా

బాపట్ల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : నకిలీ మద్యం తయారీలో అద్దేపల్లి జనార్దనరావును ప్రోత్సహించి అభయహస్తం ఇచ్చిన వ్యక్తి మాజీ మంత్రి, వైసీపీ నాయకుడు జోగి రమేష్ అని సంగం డెయిరీ మాజీ ఛైర్మన్ కొల్లా వీరయ్యచౌదరి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. చంద్రబాబు ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే ఈ కుట్రకు సహకరిస్తే రూ.3 కోట్లు ఇచ్చి ఆఫ్రికాలో లిక్కర్ వ్యాపారం చేసుకునేందుకు సహాయం అందిస్తామని నమ్మపలికి ఈ ఉచ్చులోకి దింపినట్లు జనార్దనరావు వాంగ్మూలం ఇచ్చారని చెప్పారు. జోగి అన్ని పాపాలు పండే అన్ని ఆధారాలతో సిట్ అధికారులు అరెస్టు చేయటం జరిగిందన్నారు.

ప్రైవేట్ బస్సుల్లో విస్తృతంగా తనిఖీలు


ట్రావెల్స్ బస్సులు తనిఖీ చేస్తున్న పట్టణ సీఐ రాంబాబు, మోటారు వాహనాల తనిఖీ అధికారి ప్రసన్నకుమారి

బాపట్ల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ ట్రావెల్ బస్సులను మంగళవారం రాత్రి విస్తృతంగా తనిఖీ చేశారు. పట్టణంలోని జీబీసీ రోడ్డులో సీబీజెడ్ చర్చి దగ్గర బెంగుళూరు వెళ్ళే బస్సులను పట్టణ సీఐ ఆర్.రాంబాబు, మోటారు వాహనాల తనిఖీ అధికారిణి ప్రసన్నకుమారి సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు. ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు నేషనల్ హైవే-16, ఎహెచ్-216ల మీద ప్రైవేట్ బస్సులు, అద్దె బస్సులను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాలకు జరిమానాలు విధించారు. వాహనపత్రాలు, అదనపు డ్రైవర్, రూట్, సీట్లు, ఎమర్జన్సీ డోర్, అగ్నిప్రమాద నివారణ చర్యలు వంటి వాటిని పరిశీలించారు. బాపట్లలో రెండు బస్సులకు జరిమాన విధించారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రయాణికులు నగదు చెల్లించి ప్రయాణం చేసేటపుడు సౌకర్యాలతోపాటు రక్షణపరమైన ఏర్పాట్లు పొందే హక్కు ఉందన్నారు. బస్సు ఎక్కేటపుడు అత్యవసర ద్వారం ఎక్కడ ఉందో తెలుసుకోవాలన్నారు. డ్రైవర్, సిబ్బంది కండీషన్ ఎలా ఉందో గమనించాలన్నారు. భద్రతా పరమైన లోపం ఉన్నా, నిర్లక్ష్యంగా వ్యవహరించినా, అల్కాహాలు సేవించినా 112 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

నో డ్రగ్స్, నో టెన్షన్‌పై గ్రామస్థులకు అవగాహన


గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ వెంకటశివకుమార్

పిట్టలవానిపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలోని చందోలు గ్రామపంచాయతీ పరిధిలో మంగళవారం చందోలు ఎస్ఐ మర్రి వెంకటశివకుమార్ ఆధ్వర్యంలో నో డ్రగ్స్, నో టెన్షన్‌పై గ్రామస్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై వెంకటశివకుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వారికి సూచించారు. మత్తుపదార్థాలు అమ్మిన, సేవించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చందోలు పోలీసు స్టేషన్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

మురుగుకాల్వలకు మరమ్మతులు

పిట్టలవానిపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండల ఎంపీడీవో సీహెచ్ శేఖర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామపంచాయతీలలోని కార్యదర్శులు రహదార్లపై నిలిచిన వర్షపునీటిని బయటకు తరలించటంతోపాటు కాల్వలలో పేరుకుపోయిన వ్యర్థాలను తొలిగిస్తున్నట్లు ఆయన తెలిపారు. మంతెనవారిపాలెం గ్రామపంచాయతీ కూడలిలో గల డ్రైనేజి కాల్వమురుగునీరుతో నిండి రహదార్లపైకి వస్తుండటంతో మంతెనవారిపాలెం గ్రామసర్పంచ్ లక్కంరాజు ఆదిలక్ష్మి వెంకటపతిరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామపంచాయతీ సిబ్బంది కూలీలతో మురుగు కాల్వలకు మరమ్మతులు చేపట్టారు.

వర్షపునీరు తొలిగించిన పంచాయతీ కార్యదర్శి

కర్లపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కర్లపాలెం పంచాయతీ దండుబాటలో గృహాల మధ్య నిలిచిన వర్షపునీరును సర్పంచ్ లలితకుమారి ఆదేశాలతో మోటార్లతో పంచాయతీ కార్యదర్శి సునీత తన సిబ్బందితో తొలగించారు.

నీరు పోయే దారేది?

● పలు వార్డుల్లో నిలిచిన వర్షం నీరు
● ఇబ్బందులు పడుతున్న ప్రజలు
● పట్టించుకోని అధికారులు

బాపట్ల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని పలువార్డులలో ఇళ్ళ మధ్య నిలిచిన వర్షపు నీటి వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. నిలిచిన వర్షపునీరు బయటకు వెళ్ళేందుకు సరైన డ్రైయినేజి వ్యవస్థ లేకపోవటం ప్రధాన కారణమైతే కొన్నిచోట్ల మైనర్ డ్రైయిన్‌లను పూర్తిగా పూడ్చివేశారు. దీనివల్ల ఖాళీ స్థలాలలో నిలిచి నీరు పొంగి రోడ్లమీద ప్రవహిస్తున్నది. మొంథా తుపాన్ దగ్గర నుంచి వర్షాలు పడుతూనే ఉన్నాయి. మంగళవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో వార్డులో నిలిచిన నీరు తగ్గుముఖం పడుతుంది అనుకుంటున్న సమయంలో మరలా వర్షపునీరు వచ్చి చేరింది. దీంతో జనజీవనం అస్తవ్యస్థంగా మారింది. దోమలవ్యాప్తి తీవ్రమైంది. విషజ్వరాలు వచ్చి ప్రజలు అల్లాడుతున్నారు. మురికివాడల ప్రజల జీవనం దయనీయంగా మారింది. అధికారులు మాత్రం ప్రధాన కూడళ్ళలో మాత్రమే శానిటేషన్ పనులు చేయించి చేతులు దులుపుకుంటున్నారు. వార్డులో, లోతట్టుప్రాంతాలలో నిలిచిన నీటిని తొలిగించి శానిటేషన్ పనులు చేయటంలేదని పెద్దఎత్తున విమర్శలు వస్తున్నాయి. పట్టణంలోని 2వ వార్డు క్రిస్టియన్‌పేట, మూడో వార్డు రాజీవ్‌గాంధీకాలనీ, 8వవార్డు శారదాపురి కాలనీ, 9వ వార్డు మూర్తిరక్షణ్‌నగర్, 10వ వార్డు ప్యాడిసన్‌పేట, ఆంధ్రకేసరి నగర్, 11వవార్డు విద్యానగర్, ఇందిరాకాలనీ, చెంగల్రాయుడు తోట, నరాలశెట్టివారిపాలెం పరిసర ప్రాంతాలలో నిలిచిన నీరు బయటకెళ్ళే దారి కనిపించటం లేదు. దీనికితోడు నిలిచిన నీటివల్ల దుర్గంధం వెదజల్లుతున్నది. పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఎక్కడా అంటువ్యాధులు వ్యాపిస్తాయోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఖాళీ స్థలాలు, పొలాలు మొత్తం ఏకమై నీరు నిలిచి ఉండటం వల్ల విషపురుగులు రోడ్లపైకి, ఇళ్ళల్లోకి వస్తున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు సమస్యపై స్పందించి శాశ్వత పరిష్కారం చూపించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.


పట్టణంలోని క్రిస్టియన్ పేటలో నిలిచిన వర్షపునీటిలో నడుచుకుంటూ వెళుతున్న మహిళలు


నరాలశెట్టివారిపాలెంలో గృహాల చుట్టూ చేరిన వర్షపు నీరు

ఆకట్టుకున్న గరికపాటి ఆధ్యాత్మిక ప్రవచనం


ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తున్న గరికపాటి నరసింహారావు

బాపట్ల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల పట్టణంలోని ఎస్ఎన్‌పి అగ్రహారంలో వేంచేసియున్న శ్రీ గంగా పర్వతవర్ధిని సమేత శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం శతజయంతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం రాత్రి తూర్పుసత్రం ఆవరణలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త గరికపాటి నరసింహారావు ప్రవచనం ఏర్పాటు చేశారు. శ్రీరామలింగేశ్వరస్వామి వైభవం, శివకల్యాణం గురించి గరికపాటి ప్రవచించారు. ఆలయ ధర్మకర్తలు ఆదూరి హరినారాయణ పర్యవేక్షణలో అర్చకస్వాములు కొల్లిపర ప్రసాద్‌స్వామి, గూడూరు చిట్టిబాబు, సాయివెంకట్, పంగులూరి కౌండిన్య, నెమలికంటి హనుమంతరావులు పాల్గొన్నారు.

డిఫెన్స్ సర్వీస్ పూర్తి చేసినవారు సర్టిఫికెట్‌లివ్వాలి

● అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ మధుబాబు

బాపట్ల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : డిఫెన్స్ సర్వీస్ పూర్తి చేసిన వారు నేషనల్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్‌ను స్పర్శ్ కేంద్రంలో ఇవ్వాల్సి ఉంటుందని అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ మధుబాబు తెలిపారు. బాపట్ల వ్యవసాయ కళాశాలలోని స్పర్శ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెలాఖరిలోపు ఎయిర్‌ఫోర్స్, ఆర్మీ, నేవీలో పని చేసి ఉద్యోగవిరమణ చేసిన వారంతా లైఫ్ సర్టిఫికెట్‌లు సమర్పించాలన్నారు. ఫేస్‌యాప్ ద్వారా కూడా దీనిని చేయటం జరుగుతుందన్నారు. సమావేశంలో సీనియర్ ఆడిటర్‌లు పి.హీరధర్, సీహెచ్ విద్యాసాగర్, పదవీవిరమణ చేసిన ఉద్యోగులు పాల్గొన్నారు.

పాడిరైతులకు పశువుల దాణా అందజేత

బాపట్లరూరల్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం పడమర బాపట్ల పంచాయతీలోని పాడి రైతులకు పశువుల దాణాను బాపట్ల మార్కెట్ యార్డు ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు బేతపూడి సొసైటీ ఛైర్మన్ గంపాల వెంకటరామకృష్ణారెడ్డి, వెస్ట్ బాపట్ల గ్రామ టీడీపీ అధ్యక్షుడు సమ్మెట మల్లికార్జునరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాడి రైతులను కూటమి ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొంతిన ఏడుకొండలురెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


పాడి రైతులకు దాణాను అందజేస్తున్న రామకృష్ణారెడ్డి, మల్లికార్జునరెడ్డి తదితరులు

రాష్ట్ర స్థాయి మాక్ అసెంబ్లీకి పేర్లి సహస్ర ఎంపిక

కర్లపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెదగొల్లపాలెంలో 9వ తరగతి చదువుతున్న పేర్లి సహస్ర రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా నియోజకవర్గస్థాయిలో జరిగిన వక్తృత్వ పోటీలలో ద్వితీయ స్థానం పొంది రాష్ట్ర స్థాయి మాక్ అసెంబ్లీకి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రత్తిపాటి సుభాషిణి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని పేర్లి సహస్రను, సోషల్ టీచర్ దత్‌ను ఎంఈవో-2 డాక్టర్ ఎస్.విజయశ్రీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగరాజు, శ్రీనివాస్, హిమలత, బాపూజి, వెంకటేష్, మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు. ఎస్ఎంసీ ఛైర్మన్ కె.సుస్మిత, ఇతర సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.


సహస్రను అభినందిస్తున్న ఎంఈవో-2 విజయశ్రీ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

మాక్ అసెంబ్లీకి చెరుకుపల్లి జడ్‌పీహెచ్‌ఎస్ విద్యార్థిని..


శ్రావణప్రియ

చెరుకుపల్లి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రేపల్లెలో జరిగిన నియోజకవర్గ స్థాయి వక్తృత్వ పోటీలు, క్విజ్ కాంపిటీషన్స్‌లో చెరుకుపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని మాడా శ్రావణ ప్రియ ప్రథమస్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు కాటూరి లక్ష్మీనారాయణ తెలిపారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో ఈనెల 26వ తేదీన రాజ్యాంగదినోత్సవ సందర్భంగా జరిగే మాక్ అసెంబ్లీకి శ్రావణ ప్రియ ఎంపికైనందుకు ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

పేరలి ఫీడర్‌లో మరమ్మతులు

కర్లపాలెం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : మండలంలోని పేరలి పొలాలలో ఉన్న విద్యుత్ లైన్‌కు పేరలి ఫీడర్ 11 కేవీ కాసారం విరిగిపోయిందని విద్యుత్ ఏఈ దుర్గా ప్రసాద్ తెలిపారు. కొద్దిసేపు విద్యుత్ సరఫరా నిలుపుదల చేసి కాసారంను ఏర్పాటు చేసి విద్యుత్ పునరుద్ధరించామని ఏఈ తెలిపారు. అదేవిధంగా మంగళవారం సాయంత్రం గణపవరం 11 కేవీ ఇన్సులేటర్ ఫెయిలైందని దానికి కూడా మరలా ఇన్సులేటర్‌ను ఏర్పాటు చేసి విద్యుత్‌కు అంతరాయం కలగకుండా విద్యుత్‌ను పునరుద్ధరించామని ఏఈ తెలిపారు.

కార్తిక దీపారాధనలు నిర్వహించాలి

భట్టిప్రోలు (కొల్లూరు), నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కార్తిక దీపారాధనలు మహిళలు నిర్వహించాలని, తద్వారా ఎంతో పుణ్యఫలం దక్కుతుందని జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు అన్నారు. స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థానం కల్యాణ మండపంలో మంగళవారం సమరసత సేవా ఫౌండేషన్ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ, అన్ని దేవాలయాల్లో కార్తీక దీపోత్సవాలు చేయాలన్నారు. అన్ని ధర్మాల్లో హిందూ ధర్మం శ్రేష్టమైందని, కులభేదాలు లేకుండా ఐక్యతతో హిందూ ధర్మరక్షణకు పాటు పడాలని అన్నారు. బుధవారం కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని ఆలయాల్లో దీపోత్సవాలు నిర్వహించాలన్నారు. 15వ తేదీన ఏకాదశ నగర సంకీర్తన నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ రేపల్లె సబ్ డివిజన్ ధర్మ విస్తారక్ చిట్టా రాములు, సుధాకర్, మహిళలు పాల్గొన్నారు.

కార్తిక పౌర్ణమి పూజలో పాల్గొనండి

రేపల్లె, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : పవిత్ర కార్తికమాసంలోని కార్తిక పౌర్ణమి సందర్భంగా ఇసుకపల్లిలోని శ్రీ భ్రమరాంబ సమేత చెన్నమల్లేశ్వరస్వామి దేవాలయంలో సాయంత్రం జ్వాలాతోరణం, దీపోత్సవ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని దేవదాయ శాఖ కార్యనిర్వహణాధికారి దివి వెంకటఅప్పలాచార్యులు తెలిపారు. కార్తీకమాసంలో పౌర్ణమికి ఎంతో విశిష్టత ఉంటుందని, భక్తులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని చెన్నమల్లేశ్వరస్వామి ఆశీస్సులు తీసుకోవాలని సూచించారు. జ్వాలాతోరణం కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించనున్నట్లు తెలిపారు.

రైతులు తెగుళ్ళపై అప్రమత్తంగా ఉండాలి

చెరుకుపల్లి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రైతులు తెగుళ్ళపై అప్రమత్తంగా వ్యవహరించాలని ఏడీఏ లక్ష్మి అన్నారు. రాంబొట్లపాలెం, కుంచాలవారిపాలెం గ్రామాలలో మంగళవారం నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం వరి పైరులో కంకినల్లి, పాముపొడ తెగులు ఉందని, వీటి నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండీ ఫారూక్, ఏఈవో బీడీ రామకృష్ణ, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ లక్ష్మి

రాష్ట్రస్థాయి అండర్-49లో కాంస్య పతకం సాధించిన లక్ష్మి

రేపల్లె, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : తైక్వాండో రంగంలో పురుషులతో సమానంగా మహిళలు రాణించటం అభినందనీయమని తైక్వాండో కోచ్ జనరల్ సెక్రటరీ వి.రావ్ అభినందించారు. మంగళవారం 69వ ఆంధ్రప్రదేశ్ స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 2025-26పోటీలకు గాను ఏలూరు జిల్లాలో నిర్వహించిన పోటీల్లో అండర్-49కేజీరాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్ టోర్నమెంట్‌లో రేపల్లెకు చెందిన జీ.తులసీలక్ష్మి కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా చీఫ్ కోచ్ కె.రోహిత్‌వర్మ, పలువురు ప్రముఖులు తులసీలక్ష్మిని అభినందించారు.


రేపల్లెకు చెందిన తైక్వాండో క్రీడాకారిణి జీ.తులసీలక్ష్మిని అభినందిస్తున్న కోచ్‌లు

వైభవంగా అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవం

బాపట్ల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కంకటపాలెంలో ఉన్న శ్రీ రాధాకృష్ణ ఆలయం దగ్గర మంగళవారం అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవాన్ని నిర్వహించారు. అయ్యప్పస్వాములు, భవానీలు, శివస్వాములు పాల్గొని భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. స్వాములు జనసందోహంతో భజన కార్యక్రమాన్ని వైభవంగా జరిపారు.

నేడు చందోలులో విద్యుత్‌కు అంతరాయం

పిట్టలవానిపాలెం, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చందోలు పంచాయతీలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో 11 కేవీ ఫీడర్ మరమ్మతుల దృష్ట్యా బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల సెక్షన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తెలిపారు.

ముగిసిన పంట నమోదు కార్యక్రమం

రేపల్లె, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఈ పంట నమోదు కార్యక్రమం ముగిసిందని, రైతులు గమనించాలని వ్యవసాయ శాఖ ఏవో మహేష్‌బాబు అన్నారు. మండలంలోని బేతపూడి, గుడ్డికాయలంక గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంట నమోదు కార్యక్రమం పూర్తయ్యిందని ఆయా జాబితాలు గ్రామాల్లోని రైతుసేవాకేంద్రాల్లో పొందుపరిచామని తెలిపారు. అభ్యంతరాలు ఉంటే రైతులు విశిష్టత సంఖ్యకు సంబంధించి ఇంకా ఎవరైనా రైతులు నమోదు చేసుకున్నట్లయితే వారం రోజుల్లోగా నమోదు చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలకు అర్హులవుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో రైతుసేవాసిబ్బంది శివకృష్ణ, తేజ, రైతులు, పాల్గొన్నారు.

సీఎం సహాయనిధిపై గ్రామాల్లో విస్తృత ప్రచారం

● నియోజకవర్గంలోని గ్రామాల్లో ఫ్లెక్సీలు
● 677 మందికి రూ.5.1 కోట్లు మంజూరు



జంపనిలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ

వేమూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం 16 నెలల పాలనలో ప్రజల ఆరోగ్య రక్షణ కోసం విశేష సహాయం అందిస్తోంది. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స పొంది ఎమ్మెల్యే ద్వారా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి వైద్య ఖర్చులను అందించడం జరుగుతుంది. ప్రజల నుంచి కూటమి ప్రభుత్వానికి అభినందనలు వెలువెత్తుతున్నాయి. నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలోని 89 గ్రామాల్లో 677 మంది లబ్ధిదారులకు ఇప్పటి వరకు రూ.5.1 కోట్లు దాకా సహాయం అందడంతో ప్రతి గ్రామంలోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నారు. లబ్ధిదారులతో పాటు టీడీపీ శ్రేణులు కృతజ్ఞతాపూర్వకంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ఎమ్మెల్యే కూడా ప్రతి సమావేశంలో ఈ పథకం అమలు విషయంపై విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నారు. పార్టీశ్రేణులకు తమ పరిధిలో వైద్య సహాయం కోసం ఆర్థిక సహాయాన్ని కోరే వారికి తప్పనిసరిగా సహకరించాలని కూడా చెప్పడం జరుగుతుంది. మండలాల వారీగా చుండూరు మండలం రూ.1,09,52,005, అమృతలూరు మండలం రూ.1,03,96,191, వేమూరు మండలం రూ.90,11,068, కొల్లూరు మండలం రూ.97,10,856, భట్టిప్రోలు మండలం రూ.1,17,28,019 నిధులను ఆయా లబ్ధిదారులకు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశారు.

బాధితులకు శివప్రసాద్ పరామర్శ

రేపల్లె, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : చికిత్స పొంది కోలుకుంటున్న ఆళ్ళవారిపాలెం గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ శిరీషను మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ మంగళవారం పరామర్శించి అండగా నిలుస్తామని హామీనిచ్చారు. అనంతరం వారికి ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తాతా ఏడుకొండలు, నాయకులు పూషడపు కుమారస్వామి, కొలసాని రాము, కేసన రామకృష్ణ, మత్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.


బాధితులకు ఆర్థికసాయాన్ని అందిస్తున్న మంత్రిసోదరుడు అనగాని శివప్రసాద్

జాతీయ కరాటే పోటీల్లో ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

వేమూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల విజయవాడలో నిర్వహించిన 24వ జాతీయ కరాటే పోటీల్లో మండలంలోని బూతుమల్లి గ్రామంలో ఉన్న మోర్గన్ అండ్ రిచ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభతో మొదటి మూడు స్థానాలను కైవసం చేసుకున్నారు. కటాస్ విభాగంలో జరిగిన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులలో పాఠశాలకు చెందిన విద్యార్థులు భానుప్రకాష్, రేవాన్స్‌లు ప్రథమస్థానం సాధించగా, మణిశాంత్, అఖిల్, అక్షిత, లోహితలు ద్వితీయ స్థానం సాధించారు. శరణదేవ్, మనోజ్, ధనుష్, రజిని, లోకేశ్వరి, మహిధర్, కార్తీక్, సన్నిలు తృతీయస్థానం సాధించారు. పాఠశాలలో మంగళవారం విద్యార్థుల అభినందన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ మృత్యుంజయరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి హాజరైన ఛైర్మన్ ఐజక్ మాట్లాడుతూ, తమ పాఠశాలకు చెందిన విద్యార్థులను విద్యలోనే కాకుండా అనేక క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యార్థులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే టీచర్ కిరణ్‌రెడ్డి, పీఈటీ గోపి, ఎం.ఆత్రేయ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.


జాతీయ కరాటే పోటీల్లో విజేతలైన విద్యార్థులతో ఇంటర్నేషనల్ స్కూల్ బృందం

డివిజన్ స్థాయి ఆటల పోటీల్లో సూరేపల్లి విద్యార్థుల ప్రతిభ

భట్టిప్రోలు (కొల్లూరు), నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : డివిజన్‌స్థాయి ఆటల పోటీల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని వీపీ అండ్ జీఎస్ఎం ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె.శ్రీనివాసశర్మ తెలిపారు. రేపల్లె మాంటిస్సోరి పాఠశాలలో మంగళవారం జరిగిన అండర్-17 విభాగంలో షాట్‌పుట్, డిస్కస్‌త్రోలో లుక్కా భవానీ ప్రసాద్ ద్వితీయ స్థానం, షాట్‌పుట్‌లో బుర్రా నాగవెంకటసూర్య తృతీయ స్థానం, డిస్కస్ త్రోలో తృతీయ స్థానం, మోర్ల అక్షర హైజంప్‌లో ద్వితీయ స్థానం సాధించారన్నారు. పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పోటీల ఎంపికకు వెళ్లనున్నట్లు హెచ్‌ఎం తెలిపారు.

నదీ స్నానాలపై నిషేధం : ఎస్ఐ

భట్టిప్రోలు (కొల్లూరు), నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : కార్తిక మాసం నదీ స్నానాలపై నిషేధం విధిస్తున్నట్లు ఎస్ఐ అమరవర్ధన్ మంగళవారం తెలిపారు. బుధవారం కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని చిలుమూరులోని కృష్ణానదిలో వరద ఉధృతిని, మత్స్యశాఖ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. బుధవారం నదీ స్నానాలపై నిషేధం విధించామని, నదీ ఉధృతి వల్ల గోతులు ఎక్కువగా ఏర్పడి నదిలో గల్లంతు అయ్యే ప్రమాదం ఉండటం వల్ల చిలుమూరులోని ఉభయ రామేశ్వర క్షేత్రానికి వచ్చే భక్తులు విషయాన్ని గమనించాలన్నారు.

దత్తత అనేది ప్రేమతోకూడిన బాధ్యత : సీడీపీవో



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీవో సుచిత్ర

రేపల్లె, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : దత్తత అనేది ప్రేమతోకూడిన సామాజిక బాధ్యత అని సీడీపీవో సుచిత్ర అన్నారు. జాతీయ దత్తత మాసం సందర్భంగా సీడీపీవో కార్యాలయంలో మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రతి బిడ్డకు ఒక కుటుంబం అనే హక్కు ఉంటుందని, దత్తత తీసుకున్న వారిపట్ల ప్రేమ అభిమానం చూపించాలన్నారు. అనాథలను దత్తత తీసుకుని వారికి అండగా నిలవటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. కార్యక్రమంలో డీసీపీ ఓ.పురుషోత్తం, జీ.కృష్ణ, స్వప్నప్రియ, ఎస్ఎం ఆషా, సూపర్‌వైజర్లు హిమబిందు, రాధిక, విజయలక్ష్మి పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలించిన ఎంపీడీవో

అమృతలూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం అమృతలూరులో జరుగుతున్న పారిశుధ్య పనులను ఎంపీడీవో మారుతీశేషమాంబ మంగళవారం పరిశీలించారు. గ్రామంలో వర్షాల వల్ల పారిశుధ్యం సక్రమంగా లేకపోవడంతో పంచాయతీ పారిశుధ్య పనులను చేపట్టింది. రహదారులు వెంట బ్లీచింగ్ చల్లడంతోపాటు, పల్లపు ప్రాంతాల్లో నిలిచిన వర్షపు నీటిని బయటకు పంపుతున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దేవరకొండ రాము, రిజ్వాన్‌బాబు పాల్గొన్నారు.

కొరత ఉన్నా.. కోరుకున్న డిప్యూటేషన్


గుంటూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయం

● జిల్లా కార్యాలయాల్లో పాతుకుపోతున్న ఉపాధ్యాయులు

● పల్నాడు జిల్లా నుంచి సిఫార్సు డిప్యూటేషన్లు
● పథకాలు అమలులో కాసుల వేట!
● పాఠశాలల్లో టీచర్ల కొరత ఉన్నా బేఖాతర్

గుంటూరు(విద్య), నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): అప్పటి దాకా బుద్ధిగా పాఠశాలలో పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులు స్థానం మారగానే అధికారి హోదాతో చెలరేగిపోతారు....పేద విద్యార్థులకు పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు డిప్యూటేషన్లపై మోజుతో సమగ్రశిక్ష, ఎంఈవో కార్యాలయాల్లో లేని అధికారాలు చెలాయిస్తున్నారు. ఒక్కో డిప్యూటేషన్‌కు లక్షలు ఖర్చుచేసి ఏళ్ళతరబడి ఇక్కడే పాతుకుపోతున్నారు. కొంతమంది పనిలేకున్నా కంప్యూటర్ వర్కు పేరుతో సమగ్రశిక్ష, ఎంఈవో కార్యాలయంలో కాలం వెళ్ళదీస్తున్నారు. మరీ విచిత్రం ఏమిటంటే వెనుకబడిన ప్రాంతమైన పల్నాడు జిల్లా నుంచి సైతం డిప్యూటేషన్ పేరుతో సమగ్రశిక్ష కార్యాలయంలో ఏళ్ళతరబడి పాతుకుపోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పనిలో పనిగా కొన్ని పథకాల అమలులో భారీగా దండుకుంటున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.

అక్కడ జీతం.....ఇక్కడ పని

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు, కేంద్ర ప్రభుత్వం అమలు చేసే కొన్ని పథకాలను విద్యాశాఖతో సమన్వయం చేసు కుని సమగ్రశిక్ష పనిచేస్తుంది. ప్రధానంగా నూతన పాఠశాల భవనాల నిర్మాణం, ప్రత్యేక అవసరాల విద్య, ఐఈడీ కేంద్రాల నిర్వహణ, నాడు నేడు పనుల పర్యవేక్షణ, బాలకార్మికుల్ని గుర్తించి బడుల్లో చేర్పించడం తదితర ప్రధాన విధులు సమగ్రశిక్ష ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఆయా పనులు చేయడానికి విద్యాశాఖలో నాన్ టీచింగ్ సిబ్బందితో పనిచేయించవచ్చు. అయితే డిప్యూటేషన్ పేరుతో ఉపాధ్యాయులు ఇక్కడ చేరి హల్‌చల్ చేస్తున్నారు.

సమగ్రశిక్షలో పనిచేసేందుకు ఓ టీచర్ బొల్లాపల్లి నుంచి ఓ ప్రజాప్రతినిధి నుంచి సిఫార్సు లేఖ తీసుకువచ్చి ఇక్కడ చేరిపో యారు. ఇప్పటికే పల్నాడు జిల్లాలో టీచర్స్ లేక అనేక ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం కిమ్మనకుండా డిప్యూటేషన్‌పై టీచర్లను ఇక్కడ నియిమించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

సమగ్ర శిక్ష ఆధ్వర్యంలోని ప్రత్యేక అవసరాల విద్య విభాగంలో పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఇక్కడ కొంతమంది దాదాపు పది సంవత్సరాల నుంచి పని చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక నాడు నేడు పనుల్ని పర్యవేక్షించడానికి కొంతమంది ఉపాధ్యాయులు డిప్యుటేషన్‌పై వచ్చి పనిచేస్తున్నారు. రోజుకు గంటకు మించ కూడా ఇక్కడ పని ఉండదు. కార్యాలయంలో బయోమెట్రిక్, ముఖ హాజరు వేసి ఎంచక్కా సొంతపనుల్లో నిగ్నమౌతున్నారు.

సమగ్ర శిక్షలో పనిచేసే ఓ ఉపాధ్యాయులు రియల్ ఎస్టేట్, బినామీల పేరుతో అపార్టుమెంట్ కాంట్రాక్టు వర్కులు చేస్తున్నట్లు సమాచారం.

ఉమ్మడి జిల్లాలోని ఎంఇవో కార్యాలయంలో కూడా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. మండలస్థాయిలో కొంతమంది ఉపాధ్యాయులు ఉపాధ్యాయుల జీతాలు బిల్లులు చేయడం, సర్వీసు మేటర్స్ సెటిల్ చేయడం వారి వద్ద నుంచి అందినకాడికి దండుకోవడం పనిగా పెట్టుకున్నారు. కొన్ని ఎంఇవో కార్యాలయంలో ఉపాధ్యాయులు సస్పెండ్ అయిన ఉపాధ్యాయుల మేటర్స్ సెటిల్ చేయడానికి దళారి పాత్ర పోషిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దాదాపు అన్ని ఎంఈవో కార్యాలయాల్లో ఉపాధ్యాయులు డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలోని సమగ్రశిక్ష, ఎంఈవో కార్యాలయంలో దాదాపు వంద మంది వరకు డిప్యుటేషన్‌పై పనిచేస్తున్నారు. పిల్లలకు పాఠాలు చెప్పాలని ప్రభుత్వం జీతాలు ఇస్తుంటే వక్రమార్గంలో డిప్యుటేషన్‌పై వచ్చికార్యాలయంలో పాతుకు పోతున్నారు. దీనివల్ల అనేక పాఠశాలల్లో ఉపాధ్యాయులు కొరత నెలకొందని ఉపాధ్యాయ సంఘాలు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల మెగా డీఎస్సీ ద్వారా నియాకాలు చేపట్టినా ఇంకా ఉపాధ్యాయుల కొరత ఉందంటే దానికి ప్రధాన కారణం డిప్యుటేషన్‌పై ఉపాధ్యాయులు పనిచేస్తూ పాఠాలలకు డుమ్మా కొట్టడమే కారణమని సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు.

సముద్ర స్నానాలు నిషేధం

బాపట్ల, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): పవిత్ర కార్తిక మాసం పౌర్ణమి రోజు బుధవారం సూర్యలంక సముద్ర తీరంలో భక్తుల పుణ్య స్నానాల ఆచరణకు బ్రేక్ పడింది. సూర్యలంకతోపాటు పాండురంగాపురం, రామచంద్రాపురం, వాడరేవు, రామాపురం బీచ్‌ల్లో సముద్ర స్నానాలను అధికారులు పూర్తిగా నిషేధించారు. కార్తిక పౌర్ణమికి సూర్యలంకలో సముద్ర స్నానానికి భక్తులను అనుమతించాలని ముందుగా అధికారులు భావించి.. అందుకు తగిన ఏర్పాట్లు చేశారు. అయితే వాతావరణం అనుకూలించకపోవడం.. మంగళవారం భారీ వర్షం కురవడంతో.. కార్తీక పౌర్ణమి రోజు కూడా భక్తులకు, పర్యాటకులకు ప్రవేశం లేదని ఆర్డీవో పి. గ్లోరియా ప్రకటన విడుదల చేశారు. మళ్లీ తీరానికి అనుమతి ఎప్పటి నుంచి అనేది ప్రకటించే వరకు సూర్యలంక తీరానికి రాకూడదని ప్రకటించారు. ఏ ఒక్కర్నీ సముద్రం వైపు రాకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.


మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ఏర్పాటు చేసిన తాత్కాలిక గదులు

తీరంలో వెలగని కార్తిక దీపం

మొంథా తుఫాన్ ప్రభావంతో గత నెల 22న నుంచి బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీరానికి పర్యాటకుల ప్రవేశాన్ని అధికారులు నిలిపివేశారు. తుఫాన్ కారణంగా సముద్రంలో అనేకచోట్ల గుంతలు ఏర్పడటంతో.. ప్రమాదాలు పొంచి ఉన్నాయని గ్రహించిన అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. సూర్యలంక ప్రధాన రహదారికి అడ్డుగా బారికేడ్‌లు ఏర్పాటు చేసి రాకపోకలను పూర్తిగా నిషేధించారు. కార్తిక మాసం రెండో సోమవారం సూర్యలకలో ప్రవేశం ఉంటుందని భక్తులు భావించారు. పోలీసు, రెవెన్యూ అధికారులు ముందుగా ఈ నెల 4వ తేదీ వరకు అనుమతి లేదని ప్రకటించారు. ఇప్పుడు పౌర్ణమి రోజు కూడా రాకపోకలకు పూర్తిగా నిషేధం విధించారు. ఏటా కార్తిక పౌర్ణమి రోజు లక్షలాది మంది భక్తులు తీరానికి వచ్చి పుణ్యస్నానాలు ఆచరించి పూజలు నిర్వహిస్తారు. బాపట్ల పరిసర ప్రాంతాల నుంచే కాకుండా దూర ప్రాంతాల నుంచి భక్తజనం విశేషంగా తరలి వస్తుంటారు. ఈ ఏడాది ఇప్పటి వరకు తీరంలో కార్తిక దీపాలు వెలిగించ లేదు. పూజలు నిర్వహించ లేదు. సముద్రగర్భంలో ప్రమాదకారకమైన గుంతలు ఏర్పడటం వల్లే అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.

ప్రజా దర్బార్‌లో వినతుల వెల్లువ

● తొలిసారిగా.. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ● రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలు ● స్వయంగా అర్జీలను స్వీకరించిన మంత్రి నారా లోకేశ్


అర్జీలు స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేశ్


ప్రజా దర్బార్‌లో దివ్యాంగురాలి సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి నారా లోకేశ్

మంగళగిరి సిటీ, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): మంగళగిరిలో మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజా దర్బార్‌కు ప్రజల నుంచి వినతులు వెల్లువెత్తాయి. 70వ రోజు ఈ కార్యక్రమాన్ని తొలిసారిగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. మంత్రి నారా లోకేశ్ ను కలిసి సమస్యలను విన్నవించేం దుకు రాష్ట్రం నలుమూలల నుంచి ప్రజలు, బాధితులు పెద్దఎత్తున తరలివ చ్చారు. లోకేశ్‌ను కలిసి తమ గోడు చెప్పుకునేందుకు ఎంతో ఓపిగ్గా వేచిఉన్నారు. ప్రతి ఒక్కరినీ మంత్రి లోకేశ్ ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను సావధానంగా విన్నారు. ప్రతి విజ్ఞప్తిని స్వయంగా పరిశీలించి, తక్షణ పరిష్కారం చేయగలిగిన సమస్యలకు సంబంధించి సిబ్బందికి అప్పటికప్పుడే ఆదేశాలు జారీచేశారు. గత వైసీపీ పాలనలో జరిగిన అన్యాయాలు, అక్రమాలను గురించి వివిధ జిల్లాలకు చెందిన బాధితులు అర్జీల రూపంలో మంత్రికి అందజేశారు. చివరి వ్యక్తిని కలిసే వరకు ప్రజా దర్బార్ కొనసాగింది. దాదాపు నాలుగు గంటలపాటు జరిగిన ప్రజా దర్బార్‌లో మంత్రి లోకేశ్ సుమారు నాలుగు వేల మందిని కలిసి అర్జీలను స్వీకరించారు. కూటమి ప్రభు త్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని, అందరికీ అండగా ఉంటానని మంత్రి భరోసా ఇచ్చారు.

ప్రకాశం బ్యారేజి దిగువకు వరద నీరు




తాడేపల్లి టౌన్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల కారణంగా ఎగువ ప్రాజె క్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద కృష్ణానది వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన పులిచింతల ప్రాజెక్టుతోపాటు మున్నేరు, వెలగలేరు, కీసర తదితర ప్రధాన వాగుల నుంచి 27,586 క్యూ సెక్కుల వరద నీరు మంగళవారం ఇన్‌ఫ్లోగా నమోదు అవుతుండగా 25,375 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతుండగా తూర్పు డెల్టా కాలువకు 1,514 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 516 క్యూసెక్కులు, గుంటూరు చానల్‌కు 181 క్యూసెక్కుల నీటిని వదులుతున్నట్టు జేఈ తెలిపారు.

సాగర్ నీటి నిల్వ 310 టీఎంసీలు

విజయపురిసౌత్, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): సాగర్ జలాశయం నీటిమట్టం మంగళవారం నాటికి 589.40 అడుగులు ఉంది. ఇది 310.25 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 10, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,495, ఎస్ఎల్‌బీసీ ద్వారా 600, మొత్తం ఔట్‌ఫ్లో 44,095 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 44,095 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

టెయిల్ పాండ్ రిజర్వాయర్‌కు 33211 క్యూసెక్కులు

రెంటచింతల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన రిజర్వాయర్‌కు ఎగువనసాగర్, ఎత్తిపోతల, హాలియా వాగుల నుంచి 33,211 క్యూసెక్కుల నీరు వస్తోందని ప్రాజెక్టు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, నాగరాజులు తెలిపారు. ప్రాజెక్టుకున్న 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 4 గేట్లను 1.5 మీటర్ల మేర ఎత్తి 28344 క్యూసెక్కులు, విద్యుదుత్పత్తి అనంతరం టేల్ రేస్ చానల్ ద్వారా 4,395 క్యూసెక్కులు మొత్తంగా 32,739 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నామన్నారు. రిజర్వాయర్‌లో 74.95 మీటర్ల మేర నీరుండగా ఈ నీరు 6.7040 టీఎంసీలకు సమానమన్నారు. సోమవారం అర్ధరాత్రి 12 గంటల వరకు ఒక యూనిట్ ద్వారా 0.545 ఎంయూల విద్యుత్ తయారైందన్నారు. ఏప్రిల్ 1 నుంచి ఇప్పటి వరకు 64.6716 ఎంయూల విద్యుదుత్పత్తి జరిగిందని తెలిపారు. 2026 మార్చి 31 నాటికి విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం 80 ఎంయూలన్నారు.


టెయిల్‌పాండ్ ప్రాజెక్ట్‌లో నీరు

జాడలేని ఆహార సలహా సంఘాలు

● సమీక్షలు నిర్వహించని అధికారులు
● ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు ● మూడు ఏళ్ల నుంచి కమిటీలకు మంగళం


తాడికొండలోని తహసీల్దార్ కార్యాలయం

తాడికొండ, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): ఆహార పదార్థాల నాణ్యత, ధరల నియంత్రణలో ప్రజలకు సేవలందించాల్సిన ఆహార సలహా సంఘాలు మచ్చుకైనా కన్పించడం లేదు. దీంతో ఆహార పదార్థాల్లో నాణ్యత లోపించడంతో పాటు ధరలు కూడా ఆకాశాన్నంటుతున్నాయి. డివిజన్, మండల స్థాయి కమిటీలు, జిల్లా స్థాయిలో సలహా సంఘాల కమిటీలను కలెక్టర్లు లీడ్ చేస్తుంటారు. ఈ కమిటీలో కలెక్టర్‌తో పాటు జిల్లా ఉన్నాతాధికారుల, ప్రజా ప్రతినిధులు కూడా ఉంటారు. మండల స్థాయిలో తహసీల్దారు, ప్రజా ప్రతినిధులు, రేషన్ డీలర్లు, ప్రజా సంఘాలు కమిటీలో ఉంటారు. తహసీల్దార్ ఈ కమిటీని లీడ్ చేస్తుంటారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి జిల్లా పౌరసరఫరా శాఖ నిబంధనల మేరకు మండల స్థాయి కమిటీలను నియమిస్తారు.

తూతూ మంత్రంగా సమావేశాలు


గత ప్రభుత్వ హయాంలో మండల స్థాయిలో ఆహార సలహా సంఘాలు కనిపించకుండా పోయా యి. మూడేళ్ల నుంచి ఒక్క సమావేశం కూడా జరగ లేదు. అంతకముందూ తూతూ మంత్రంగా కానిచ్చే వారు. వాస్తవానికి మూడు నెలలకోసారి మండల స్థాయి సమీక్షల్లో తీసుకున్న నిర్ణయాలను డివిజన్ స్థాయిలో కమిటీకి తెలపాలి. డివిజన్ సంఘాలు జిల్లా కమిటీలకు నివేదికను పంపించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి కంటితుడుపు చర్యలుగా సమావే శాలను అధికారులు నిర్వహించేవారు. అధికారులు ఆహార సలహా సంఘాల సమావేశాలు నిర్వహిం చాలని వివిధ పార్టీ నాయకులు, ప్రజా సంఘాలు కోరుకుంటున్నాయి.

● సలహా సంఘాల విధులు

- కమిటీ సభ్యుల దృష్టికి వచ్చిన ఆహారం పదా ర్థాల శుభ్రత, నాణ్యత, ధరల నియంత్రణ లేకపోవడం, అధిక ధరలకు విక్రయించడం వంటి వాటిని ఉన్నతాధికారుల దృష్టి తీసుకెళ్లాలి.
- ఈ నివేదికలు జిల్లా అధికారులకు అందగానే సరైన నిర్ణయం తీసుకుని అమలు చేయడం, ధరల నియంత్రణ అడ్డుకట్ట వేయడం వంటివి చేయాలి.
- ఆహార సలహా సంఘాలు వైఎస్. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పటి నుంచి కొనసాగాయి. అనంతరం టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటిని కొసాగించింది.
- వైసీపీ ప్రభుత్వంలో సలహాల సంఘాల ఊసే లేకుండా పోయింది. కొత్త ఏర్పాటైన ఎన్‌డీఏ కూటమి ప్రభుత్వంలోనైన ఆహార సలహా సం ఘాల కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చే యాల్సిన అవశ్యకత ఉంది. ఇప్పటికైన ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఆహార భద్రత విషయంలో ప్రజలకు మెరుగైన సేవలందించాలని కోరుతున్నారు.

అధికారుల పర్యవేక్షించాలి

చింతల భాస్కరరావు, ఆహార సలహా సంఘం కమిటీ సభ్యుడు, తాడికొండ



అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. దుకాణాల్లో సరుకుల నాణ్యతను పరిశీలించాల్సి ఉంది. కల్తీ సరుకులపై అధికారులు దృష్టి పెట్టాలి. ఆహార సలహా సంఘాల సమావేశాలను ఏప్పటికప్పుడు అధికారులు నిర్వహించాలి. వినియోగదారులకు అందుబాటులోకి ధరలు వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

దేవదాయశాఖ అలర్ట్

● నేడు కార్తిక పౌర్ణమి
● కాశీబుగ్గలో ఘటనతో శైవక్షేత్రాల్లో ముందస్తు జాగ్రత్తలు

గుంటూరు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): కార్తిక పౌర్ణమి పూజలు బుధవారం అన్ని శైవక్షేత్రాల్లో వైభవంగా జరగనున్నాయి. శివుడికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తిక మాస పౌర్ణమి పూజలకు భక్తుల రద్దీ దృష్ట్యా దేవదాయశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు. అయితే శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో ఘటనతో అధికారులు మరింత అలర్ట్ అయ్యారు. ఈ మేరకు మంగళవారం గుంటూరు దేవదాయ శాఖ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు శైవక్షేత్రాలను దర్శించి.. ఈవోలు తీసుకుంటున్న భద్రత చర్యలను పరిశీలించారు. దర్శనం సమయంలో, దీపారాధనలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా పెదకాకాని మల్లేశ్వరస్వామి, అమరావతిలోని అమరేశ్వరస్వామి, గోవాడ బాల కోటేశ్వరస్వామి, కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి, ద్రైదలోని అమరలింగేశ్వర స్వామి, కొత్తపేటలోని ఉమామహేశ్వర స్వామి దేవస్థానాలతో పాటు పలు ఆలయాల్లో కార్తిక దీపారాధనలకు పెద్దఎత్తున భక్తులు తరలిరాను న్నారు. కోటప్పకొండ, పెదకాకాని, అమరావతి ఆల యాలకే.. 50వేల మందికి పైగా భక్తులు రానున్నా రనే అంచనాతో ఏర్పాట్లు పూర్తి చేశారు. అధికారులు మైకుల ద్వారా నిరంతరం భక్తుల మార్గనిర్దేశ నం చేయనున్నారు. అలయాల్లో బారికేడ్లు, క్యూలైన్లు, ఇతర మార్గాలను ఉన్నతాధికారులకు తెలియకుండా మార్చకూడదని, అత్యవసర, బయటకు వెళ్లే మార్గాల్లో భక్తులను అడ్డుకోకూడదని కమిషనర్ ఆలయాల ఈఓలకు స్పష్టం చేశారు. క్యూలైన్లలో భక్తులు వ్యతిరేక దిశలో ప్రవేశించకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ముఖ్యంగా ఆలయాల్లో భక్తులు సంయమనంతో ఉండాలని, పరుగులు తీయడం, తోపలాటలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గుంపులు గుంపులుగా గుమికూడరాదని, ఆలయ సిబ్బంది సూచనల మేరకు నడుచుకోవాలని సూచించారు.

డాక్టర్ ఇంటిలో భారీ చోరీ

● రూ. 60లక్షల విలువైన బంగారం, నగదు అపహరణ

తెనాలి, నవంబరు 4, (ఆంధ్రజ్యోతి): తెనాలి పట్టణంలోని ఒక ప్రముఖ వైద్యుని ఇం టిలో జరిగిన భారీ దొంగతనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న హాస్పిటల్ పైఅంతస్తులో డాక్టర్ దంపతుల కుటుంబం నివాసం ఉంటోంది. వారి ఇంటిలో దాచిన నగదు గతంలో పలుమార్లు మాయం కావడంతో స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో పలుమార్లు ఫిర్యాదు చేశారు. అక్కడ పనిచేవారిలో ఎవరైనా చేసి ఉంటా రని అనుమానించారు. ఆ వివరాలనే ఫిర్యాదులో పేర్కొన్నారు. అ యితే ఆ దొంగతనాల గుట్టు తేలకముందే తాజాగా పెద్ద మొత్తంలో బంగారం దొంగతనం జరగడం సంచలనం కలిగించింది. రూ.60 లక్షల విలువైన బంగారు బిస్కెట్లు మాయమైనట్టు గుర్తించిన డాక్టర్ మంగళవారం త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశా రు. ఈ వరుస దొంగతనాల వెనుక ఇంటి దొంగల పని అయి ఉంటుందన్న అను మానం ఒక కోణంలో, పనిచేస్తున్న వ్యక్తులపై అనుమానంతో మరో కోణంలో విచారణ చేస్తున్నామని పోలీసులు చెబుతున్నారు. దీనిపై డీఎస్పీ జనార్దనరావును వివరణ కోరితే ఫిర్యాదు అందినమాట వాస్తవమేనని, విచారణ జరుపుతున్నామని, త్వరలో దొంగలను గుర్తిస్తామని పేర్కొన్నారు. అయితే ఈ కేసుకు సంబంధించి ఎవరి పేర్లూ పోలీసులు వెల్లడించ లేదు. కేసు నమోదు చేసిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని డీఎస్పీ వివరించారు.


పుల్లడిగుంట పొలాల్లో విరబూసిన ముద్దబంతిపూలు

బంతిపూల సోయగం

ఇక్కడ కనిపిస్తున్న తోట అరకు వ్యాలీలోని వలిసి పూల తోట అనుకుంటే తప్పులో కాలేసినట్లే. ఇవి గుంటూరు రూరల్ మండల పరిధిలోని పుల్లడిగుంట పొలాల్లో విరబూసిన ముద్దబంతి పూలతోటలు. కార్తీకమాసం పూజల్లో విస్తృతంగా ఉపయోగించే ముద్దబంతిపూలకు ఎంతో డిమాండ్ ఉంటుంది. దీంతో రైతులు విస్తారంగా సాగుచేశారు. వందల ఎకరాల్లో విస్తరించిన ఈ ముద్దబంతి పూలతోటలు అరకు వ్యాలీని తలపించేలా ఉన్నాయి. గుంటూరు నుంచి పర్చూరు, పాత మద్రాసు రోడ్డులో ప్రయాణించే వారికి ఈ పూల తోటలు కనువిందు చేస్తూ ఆహ్లాదాన్ని పంచుతున్నాయి.

-గుంటూరు (ఆంధ్రజ్యోతి)


రోడ్డుపై పూలు విక్రయిస్తున్న రైతులు

రామకూరులో విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి



మహమ్మద్ వలి (ఫైల్)

పంగులూరు,నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన ఘటన రామకూరులో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహమ్మద్‌వలి నీటి పైపును డాబాపై నుంచి కిందకు వేసే ప్రయత్నంలో పైపు ఇంటి సమీపంలోని విద్యుత్‌లైన్ తీగలపై పడింది. ఆ పైపును పైకి లాగే ప్రయత్నంలో పైపుతో పాటు విద్యుత్‌లైన్‌కు ఉన్న తీగ చేతికి తగలడంతో మహమమద్ వలి విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. వెంటనే కుటుంబసభ్యులు అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అప్పటికే వలి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య జపీనా, జాస్రూన్(9), రాధియా, రిఫాత్(7) ముగ్గురు బాలికలు ఉన్నారు. ఎస్‌ఐ వినోద్‌బాబు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

క్రేన్ ఢీకొని భార్య మృతి

భర్త, మరో మహిళకు గాయాలు



రెబికాకుమారి మృతదేహం

అద్దంకి, నవంబరు4(ఆంధ్రజ్యోతి) : మోటార్‌సైకిల్‌ను వెనుక నుంచి క్రేన్ ఢీకొనటంతో కంకణాల రేబికాకుమారి(30) మృతి చెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. పోలీసులు కథనం మేరకు.. మండలంలోని చెర్వుకొమ్ముపాలేనికి చెందిన కంకణాల వీరాంజనేయులు, భార్య రేబికాకుమారి, పిన్ని అరుణలు మంగళవారం ఉదయం మోటార్‌సైకిల్‌పై అద్దంకి-రేణింగవరం రోడ్డులో పొలం వెళ్తుండగా వెనుక నుంచి క్రేన్ ఢీకొట్టడంతో పడిపోయారు. రేబికాకుమారిని క్రేన్ బంపర్ ఈడ్చుకుంటూ పోయింది. క్షతగాత్రులను అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా రేబికాకుమారి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. గాయపడ్డ వీరాంజనేయులు, అరుణలను మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. పీఎస్సై వెంకటేశ్వరరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని గొర్రెలు మృతి



మృతి చెందిన గొర్రెలు

పంగులూరు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొండమంజులూరు వద్ద 16వ నంబరు జాతీయ రహదారిపై లారీ ఢీకొని పది గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది. కొండమంజులూరు అడ్డరోడ్డు వైపు చేరుకునేందుకు జాతీయ రహదారి దాటుతున్న గొర్రెల మందను ఒంగోలు వైపు నుంచి గుంటూరు వైపు వెళుతున్న ఓ లారీ ఢీకొట్టి వెళ్లిపోయింది. ఈ ఘటనలో పదిగొర్రెలు మృతి చెందాయి. కొండమంజులూరు క్రాస్ రోడ్డు ఎదురుగా ఉన్న ఆర్ 5 రెస్టారెంట్ ఎదురు ఈ ఘటన జరిగింది. గొర్రెలు బొల్లాపల్లిలోని బుర్ల రామాంజనేయులుకు చెందినవిగా హైవే అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

పరస్పర కేసుల నమోదు

మార్టూరు, నవంబరు4(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కోలలపూడి గ్రామంలో ఇంటి స్థలం హద్దు వివాదంపై సోమవారం చోటుచేసుకుంది. గాలి ఆరోగ్యం, గాలి అరుణ్ కుమార్‌లు తమ బంధువులతో కలిసి పరస్పరం ఇంటి వద్ద కర్రలతో ఒకరిపై మరొకరు దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో అరుణ్‌కుమార్ తలకు, ఆరోగ్యం చేతులకు భుజంపై గాయాలయ్యాయి. వారు మార్టూరు ప్రభుత్వ ఆస్పత్రిలో చేరారు. ఆస్పత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు ఆరోగ్యం ముగ్గురు వ్యక్తులపై, అరుణ్ కుమార్ నలుగురు వ్యక్తులపై ఫిర్యాదు చేశారు. దాంతో రెండు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మంగళవారం ఎస్‌ఐ సైదా తెలిపారు.

పట్టుబడిన నాలుగు ఇసుక ట్రాక్టర్లు

వేటపాలెం(చీరాల), నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : వేటపాలెం మండలం పందిళ్లపల్లి నుంచి చీరాల వైపు వెళుతున్న నాలుగు అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్లు రెవెన్యూ సిబ్బందికి పట్టుబడ్డాయి. ఈ ఘటన మంగళవారం 216 జాతీయ రహదారిలో చోటుచేసుకోగా ట్రాక్టర్లు వేటపాలెం పోలీసులకు అప్పగించారు. దీంతో వారు కేసు నమోదు చేసి డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్.. అదుపులో ప్రైవేట్ బస్సు డ్రైవరు

- విజయవాడ నుంచి బెంగళూరు వెళుతున్న ట్రావెల్ బస్సు
- బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద పోలీసుల తనిఖీలు
- రెండు గంటల సేపు బస్సులోని ప్రయాణికులు స్టేషన్ వద్ద పడిగాపులు
- ఎట్టకేలకు రెండో డ్రైవరుతో బయలుదేరిన వాహనం



మార్టూరు పోలీస్‌స్టేషన్ వద్ద ట్రావెల్ బస్సు, ప్రయాణికులు

మార్టూరు, నవంబరు4(ఆంధ్రజ్యోతి) : విజయవాడ నుంచి బెంగళూరుకు వెళుతున్న ప్రైవేటు ట్రావెల్ బస్సులో డ్రైవరు డ్రంక్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడ్డాడు. మార్టూరు పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన మంగళవారం రాత్రి మండల పరిధిలోని బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద చోటుచేసుకుంది. ఈ సంఘటనతో దాదాపు రెండు గంటల సేపు బస్సులోని ప్రయాణికులు స్టేషన్ వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. విజయవాడలో సాయంత్రం బెంగళూరుకు బయలుదేరిన ట్రావెల్ బస్సు సుమారు 9 గంటల సమయంలో బొల్లాపల్లి టోల్ ప్లాజా వద్ద చేరుకుంది. ఈ క్రమంలో మార్టూరు ఎస్‌ఐ సైదా తన సిబ్బందితో కలిసి డ్రంక్ డ్రైవ్ తనిఖీలు చేస్తుండగా బస్సు డ్రైవరు మద్యం సేవించి ఉన్నట్లు గుర్తించారు. దీంతో పోలీసులు బస్సు స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల ప్రైవేటు ట్రావెల్ బస్సులు ఊహించని విధంగా ప్రమాదాలు బారినపడుతుండటం, ప్రయాణికుల ప్రాణాలు పోతుండటంతో సీఐ శేషగిరిరావు జాతీయరహదారిపై ప్రత్యేక నిఘా చేపట్టారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా బస్సు డ్రైవరు పట్టుబడటంతో, ముందు జాగ్రత్త చర్యగా ప్రమాదాన్ని పోలీసులు నిలువరించగలిగారు. ఇదిలా ఉండగా తాము ప్రయాణిస్తున్న ట్రావెల్ బస్సు డ్రైవరు మద్యం సేవించి ఉన్నారన్న విషయం బయటపడటంతో ప్రయాణికులు షాక్‌కు గురయ్యారు. వారం రోజుల వ్యవధిలో ఉభయరాష్ట్రాలలో జరిగిన ప్రైవేటు ట్రావెల్ బస్సుల ప్రమాదాలలో జరిగిన సంఘటనతో భీతిల్లుతున్న ప్రయాణికులు ఈ సంఘటనతో దిగ్భ్రాంతికి గురయ్యారు. పోలీసుల తనిఖీ వల్ల మద్యం మత్తులో ఉన్న డ్రైవరు కారణంగా తమ బస్సు ప్రమాదానికి గురికాకుండా కాపాడారని ప్రయాణికులు పోలీసులను అభినందించారు. ఎట్టకేలకు రాత్రి 10 గంటల 45 నిమిషాల తర్వాత బస్సుకు చెందిన రెండో డ్రైవరు ఆధ్వర్యంలో బస్సు స్టేషన్ నుంచి బెంగళూరుకు బయలుదేరింది. ప్రయాణికులను దగ్గరుండి సీఐ శేషగిరావు స్వయంగా బస్సులో ఎక్కించి పంపించారు. అదేవిధంగా డ్రంక్ డ్రైవ్‌లో పట్టుబడిన డ్రైవరుపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

- కాలిబూడిదైన సామగ్రి
- మోటుపల్లిలో ఘటన



దగ్ధమైన ఇల్లు

చినగంజాం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : మండలంలోని మోటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అడవీధి పాలేనికి చెందిన వడ్లమూడి వెంకటరావు ఇంటిలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణం వస్తువులు అన్ని దగ్ధమయ్యాయి. ఈ సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. అకస్మాత్తుగా ఏర్పడిన విద్యుత్ లోపంతో మంటలు చెలరేగి రేకుల ఇంటిలోని నాలుగు మంచాలు, టీవీ దుస్తులు, గృహోపకరణాలు, ఫర్నీచర్ పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు స్పందించి తహసీల్దార్ జె.ప్రభాకరరావు, చీరాల ఫైర్ సిబ్బందిని అప్రమత్తం చేసి మంటలు అదుపు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చీరాల ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు పక్క ఇళ్లకు వ్యాపించకుండా అదుపు చేశారు. ఇంటి ముందు ఉన్న పందిరి పూర్తిగా దగ్ధమైంది. సంఘటనా స్థలాన్ని గ్రామ రెవెన్యూ అధికారి పి.నాగరాజురెడ్డి పరిశీలించి లక్షన్నర రూపాయిల ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేశారు. గ్రామస్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ అధికారులు సరఫరా నిలిపి వేసి మరమ్మతులు ప్రారంభించారు.

పారిశ్రామిక ప్రగతి

- దొనకొండకు వరుసగా ప్రాజెక్టులు
- ప్రారంభంలో సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుపై విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్ ప్రకటన
- ఇటీవల రక్షణ రంగానికి చెందిన భారీ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొచ్చిన బీడీఎల్ సంస్థ
- తాజాగా ప్రపంచ స్థాయి క్యాన్సర్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు
- ఏడాదిన్నర ప్రజాప్రభుత్వం పాలనలో చిగురిస్తున్న ఆశలు
- ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎండమావిగా అభివృద్ధి



దొనకొండను సూచించే బోర్డు

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిన్నర కాలంలోనే దొనకొండలో పారిశ్రామిక ప్రగతి దిశగా అడుగులు పడుతున్నాయి. వరుసగా కీలక ప్రాజెక్టులకు ఆమోదం లభిస్తోంది. ఇటీవల సోలార్, తర్వాత రక్షణ రంగ భారీపరిశ్రమ, తాజాగా క్యాన్సర్ రీసర్చ్ సెంటర్ ఇలా వరుసగా ప్రాజెక్టులు రాబోతున్నాయి. సీఎం చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటే లక్ష్యంగా అడుగులు ముందుకు వేస్తున్నారు. ప్రకాశం జిల్లాలో అన్నిరంగాల్లో వెనుకబడిన దొనకొండ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా, జీవనోపాధి నిమిత్తం పేద ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్తున్న వలసలు నివారించాలన్నా పరిశ్రమల ఏర్పాటు ఎంతో ముఖ్యం. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు సారథ్యంలో ప్రజాప్రభుత్వం స్పష్టమైన లక్ష్యంతో ప్రాజెక్టులు తీసుకువస్తుండటంతో దొనకొండలో పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి వేగంగా అడుగులు ముందుకు పడుతున్నాయి.

దొనకొండ, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): దొనకొండలో భారీ పరిశ్రమలు ఏర్పాటయ్యే అవకాశాలు ప్రస్తుతం స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే సోలార్ పవర్ ప్రాజెక్టుతో పాటు బీడీఎల్‌కు చెందిన పరిశ్రమను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఇప్పుడు తాజాగా క్యాన్సర్ రిసర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడానికి సౌత్ కొరియా సంస్థ, చల్లా గ్రూపుల సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఇలాగే మరికొన్ని పరిశ్రమలు వచ్చేందుకు అవకాశాలు ఉన్నాయి. దొనకొండ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు నిమిత్తం ఇటీవల భారత్ డైనమిక్స్ లిమిటెడ్(బీడీఎల్) సంస్థ ఒక అడుగు ముందుకేసి దొనకొండలో రెండు దశలుగా రూ.1,200 కోట్ల పెట్టుబడులతో ఆయుధ క్షిపణుల తయారు పరిశ్రమ ఏర్పాటుకు ముందుకొచ్చి అందుకు 1,400 ఎకరాల భూమి అవసరంగా ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ పరిశ్రమ ఏర్పాటైతే ప్రత్యక్షంగా, పరోక్షంగా 1,600 మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉంది. ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులన్నీ సకాలంలో వస్తే ఏడాదిలో పరిశ్రమ పనులను ప్రారంభించి, రెండేళ్లకు పూర్తిచేసేలా ఆ సంస్థ ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు తెలిసింది. అందులోభాగంగా ఇటీవల డీఆర్‌డీవో సంస్థకు చెందిన ప్రతినిధులు దొనకొండకు విచ్చేసి ఈ ప్రాంతంలోని భూములను, మౌలిక సౌకర్యాలను క్షుణ్ణంగా పరిశీలించి భూములకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని కనిగిరి ఆర్డీవో, స్థానిక తహసీల్దార్ ద్వారా తెలుసుకున్నారు.

ప్రపంచస్థాయి క్యాన్సర్ సెంటర్ ఏర్పాటు

తాజాగా సీఎం చంద్రబాబునాయుడు పిలుపు మేరకు దొనకొండ ప్రాంతంలో 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.4,260 కోట్లతో ప్రపంచ స్థాయి క్యాన్సర్ సెంటర్ ఏర్పాటుకు దక్షిణ కొరియాకు చెందిన వరల్డ్ స్మార్ట్ సిటీస్ ఫోరం ఛైర్మన్ వెల్లడించారు. చల్లా గ్రూప్స్ సంస్థల భాగస్వామ్యంతో అంతర్జాతీయ ప్రమాణాలతో క్యాన్సర్ సెంటర్ నిర్మించనున్నట్లు ప్రకటించి విజయవాడలో సోమవారం ఆయా సంస్థల ప్రతినిధులు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ కేంద్రంలో 1,500 పడకలతో ఇన్‌పేషెంట్ వార్డు, క్యాన్సర్ శస్త్ర చికిత్సలు, మెడికల్ స్కూల్, నివాస సముదాయం, బొటానిక్ గార్డెన్ తదితర ఏర్పాటు చేస్తారు. తద్వారా దాదాపు 4వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పనులు ప్రారంభిస్తామని వారు ప్రకటించారు.



దొనకొండలో భూములను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో ప్రతినిధుల బృందం(ఫైల్)

ఆ ఐదేళ్లు ప్రగతి శూన్యం.. మళ్లీ ప్రారంభం

రాష్ట్ర విభజన అనంతరం 2014లో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు దొనకొండ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని అసెంబ్లీలో నాడు ప్రకటించారు. అనంతరం ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎందరో విదేశీ ప్రతినిధుల బృందాలు పర్యటించి పరిశ్రమల ఏర్పాటుపై దృష్టిసారిస్తున్న సమయంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఐదేళ్ల వైసీపీ పాలనలో పరిశ్రమల అభివృద్ధిపై ఏమాత్రం దృష్టిసారించకపోవటంతో పారిశ్రామిక ప్రగతి ఎండమావిగా మారింది. తర్వాత అధికారంలోకి వచ్చిన టీడీపీ ఆధ్వర్యంలోని ప్రజాప్రభుత్వం ఏడాదిన్నర కాలంలో పరిశ్రమల ఏర్పాటుపై చూపుతున్న చొరవతో దొనకొండ ప్రాంతం అభివృద్ధిలో భాగంగా పరిశ్రమలు ఏర్పాటయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. త్వరలో దొనకొండ దశ మారి బంగారు కొండగా అభివృద్ధి చెందటం ఖాయమని ప్రజలు భావిస్తున్నారు.

ప్రశాంతంగా ఉద్యోగోన్నతి కౌన్సెలింగ్

- 51 మంది హాజరు, ఒకరు ప్రమోషన్ వద్దన్నారు
- మరో ముగ్గురు పంచాయతీ కార్యదర్శులు గైర్హాజరు

ఒంగోలు కలెక్టరేట్, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన గ్రేడ్-6 పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన ఉద్యోగోన్నతి కౌన్సెలింగ్ ప్రశాంతంగా జరిగింది. కలెక్టరేట్‌లోని జిల్లా పంచాయతీ కార్యాలయంలో డీపీవో వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం ఈ కౌన్సెలింగ్ నిర్వహించారు. గ్రేడ్-6లకు గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులుగా ఉద్యోగోన్నతి కల్పించేందుకు సీనియార్టీ ప్రకారం 55 మందిని కౌన్సెలింగ్‌కు పిలిచారు. అయితే 51 మంది మాత్రమే హాజరయ్యారు. ఒకరు తనకు ప్రమోషన్ వద్దని లిఖితపూర్వకంగా రాసి ఇవ్వగా, మరో ముగ్గురు కౌన్సెలింగ్‌కు రాలేదు. కౌన్సెలింగ్‌కు మంగళవారం ఉదయమే ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి ఉద్యోగులు భారీగా తరలివచ్చారు. కార్యక్రమంలో ఏవో శివారెడ్డి, మార్కాపురం డీఎల్‌పీవో సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

పేరు మార్చారు.. పనులు మరిచారు..

(5వ పేజీ తరువాయి)

చెల్లించలేదు. ఆయా భవనాలు పూర్తి అయితే తరగతి గదుల కొరత తీరుతుందని ప్రధానోపాధ్యాయులు చెబుతున్నారు. గుంటూరులోని ఏటి అగ్రహారం, పట్టాభిపురం, కేవీపీకాలనీ, ఎన్జీవో కాలనీతోపాటు మండల పరిధిలోని లాలుపురం, నల్లపాడు, ఓబులునాయుడుపాలెం, వెంగళాయపాలెం, అంకిరెడ్డిపాలెం, ఏటుకూరు గ్రామాలతో పాటు పల్నాడు, బాపట్ల జిల్లాలో కూడా అనేక పాఠశాలల్లో అసంపూర్తి భవనాలు దర్శనమిస్తున్నాయి.

కొలిక్కిరాని విచారణ

గత ప్రభుత్వం నాడునేడు పేరుతో తల్లిదండ్రుల కమిటీలకు నిర్మాణ బాధ్యతలు అప్పగించింది. పేరుకు తల్లిదండ్రుల కమిటీ ఉన్నా దాని వెనుక మాత్రం వైసీపీ అనుచరగణమే ఉంటూ నిర్మాణాలు చేపట్టింది. నాణ్యతా లోపంతోపాటు నిర్మాణాల విషయంలో అనేక ఆరోపణలు వచ్చాయి. దీంతో కూటమి ప్రభుత్వం ఆయా పనులపై విచారణ చేపట్టాలని నిర్ణయించింది. అయితే ఈ విచారణ ఎంతవరకు వచ్చిందో కూడా అర్థం కావడం లేదని ఉపాధ్యాయులు తెలిపారు.

అవీఇవీ

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలో వేటపాలెం విద్యార్థిని సత్తా



విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

వేటపాలెం(చీరాల), నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రభుత్వ పాఠశాలవిద్యార్థిని మెరిసింది. ఈ నెల 1 నుంచి 3వ తేదీ వరకు ఏలూరులో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ 69వ అండర్ 17 తైక్వాండో పోటీల్లో వేటపాలెం బాలికోన్నత పాఠశాలకు చెందిన యార్లగడ్డ లక్ష్మీప్రియ 48 -52 కేజీల విభాగంలో పాల్గొని తృతీయ స్థానం దక్కించుకుంది. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు సరోజినీ, ఉపాధ్యాయులు దేవభిక్షం, శ్రావణీ, తదితరులు ప్రత్యేకంగా ఆవిద్యార్థినిని అభినందించారు.

చెస్, యోగా పోటీలలో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులతో హెచ్‌ఎం, వ్యాయామోపాధ్యాయులు

పంగులూరు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : ఒంగోలులో జరిగిన ఉమ్మడి ప్రకాశం జిల్లాస్థాయి చెస్, యోగా పోటీలలో చందలూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. అండర్ -14 చెస్ పోటీలో చందలూరు పాఠశాల విద్యార్థి కె.సమ్మిత్‌నాయుడు విజేతగా నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. యోగా అండర్-14 విభాగంలో నాయపాము శృతి ట్రెడిషనల్‌లో ఆర్టిస్టిక్ సింగిల్, ఆర్టిస్టిక్ పెయిర్‌లో మొదటి స్థానంలో నిలిచింది. కె.హెప్సిబా, అమూల్య రిథమిక్ పెయిర్‌లో మొదటిస్థానంలో నిలువగా, అండర్-14 బాలుర విభాగంలో ఎం.వెంకటేష్ ట్రెడిషనల్, ఆర్టిస్టిక్ సింగిల్‌లో మొదటిస్థానం, అండర్ -17 బాలికల విభాగంలో ఎన్.భవ్యశ్రీ, ఎ.లిఖితలు ట్రెడిషనల్, ఆర్టిస్టిక్‌తో పాటు రిథమిక్‌లో మొదటిస్థానంలో నిలిచారు. విజేతలను హెచ్‌ఎం గిరిజ, పీడీలు కె.ప్రతిమ, మధుమూర్తి, పీఈటీ రవితో పాటు గ్రామపెద్దలు మంగళవారం పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అభినందించారు.

శ్రమదానంతో చిల్లచెట్ల తొలగింపు



రహదారిని బాగుచేస్తున్న రాజమాత కాలనీవాసులు

చినగంజాం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : మండలంలోని మున్నంవారిపాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని రాజమాతకాలనీకి వెళ్లే రహదారిని కాలనీవాసులు మంగళవారం బాగుచేశారు. ఆర్‌అండ్‌బీ రహదారి నుంచి రాజమాత కాలనీ వరకు రహదారికి ఇరువైపులా పిచ్చిచెట్లు, ముళ్లకంపలు అడ్డుగా ఉండి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పొగడ్త నాగరాజు ఆధ్వర్యంలో కాలనీకి చెందిన యువతీ యువకులు శ్రమదానం చేసి రహదారికి ఇరువైపులా ఉన్న చిల్లచెట్లను తొలగించి, రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీడీవో కె.ధనలక్ష్మి, గ్రామ కార్యదర్శి కె.సునీతలు పర్యవేక్షణ చేశారు.

జిల్లా స్థాయి చెకుముకి పరీక్షకు పావులూరు విద్యార్థులు

ఇంకొల్లు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండల స్థాయి చెకుముకి పోటీలలో పావులూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానం సాధించారు. స్థానిక ఎస్‌ఆర్‌వీఎస్‌ఆర్ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం జనవిజ్ఞాన వేదిక, యూటీఎఫ్ సంయుక్తంగా మండల స్థాయిలో చెకుముకి పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పావులూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.వైష్ణవి, ఆర్.వీరమణికంఠ, పి.పవన్‌కుమార్‌రెడ్డిలు ప్రథమస్థానం సాధించి ఈ నెల 23వ తేదీన బాపట్లలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు అర్హత పొందారని జనవిజ్ఞాన వేదిక కన్వీనర్ యు.చెంచయ్య తెలిపారు.

కొనుగోళ్లు.. కంటితుడుపే

(5వ పేజీ తరువాయి)

విజ్ఞప్తుల మేరకు అక్టోబరు 15 వరకు కొనుగోళ్లు చేపడతామని మార్క్‌ఫెడ్ తెలిపింది. తర్వాత ఆ గడువును మరో పది రోజులు పొడిగించి గత నెల 25 వరకు కేంద్రాల ద్వారా బర్లీ సేకరణ జరుపుతామని అధికారులు ప్రకటించారు. అయితే గడువు పెంపుకాలంలో నాలుగు జిల్లాల పరిధిలో మూడు కొనుగోలు కేంద్రాల ద్వారా బర్లీ సేకరణ చేపట్టామని యంత్రాంగం చెబుతోంది. కానీ ఇవన్నీ ఉత్తమాటలేనని క్షేత్రస్థాయి పరిస్థితులు తెలియజేస్తున్నాయి. తాజాగా విరుచుకుపడిన భారీ వర్షం ధాటికి బర్లీ పొగాకు బేళ్ల కిందకు వాన నీరు చేరి రోజుల తరబడి నిల్వ ఉండడంతో రైతుల ఆవేదనకు అంతేలేకుండా పోయింది. బర్లీ కొనుగోళ్లకు సంబంధించి 16,739 మంది రైతులు నమోదు చేసుకుంటే కేంద్రాలు మూసివేసే నాటికి 11,985 మంది రైతుల నుంచే బర్లీ కొనుగోలు చేశారు. ప్రభుత్వం కేటాయించిన నిధుల్లో ఇంకా రూ.136 కోట్ల మిగులు ఉన్నట్లు అధికారికంగానే తెలుస్తోంది. బర్లీ కొనుగోళ్లకు రూ.273 కోట్లు కేటాయించినట్లు ప్రభుత్వం గతంలో ప్రకటించింది. ఇప్పటివరకు జరిపిన కొనుగోళ్లకు సంబంధించి రూ.102 కోట్లు చెల్లించగా, ఇంకా రూ.35 కోట్ల వరకు పెండింగ్ ఉన్నట్లు మార్క్‌ఫెడ్ అధికారులు చెబుతున్నారు.

ఆదుకుంటామని మంత్రుల హామీ..

తుఫాన్ నష్టాన్ని పరిశీలించడానికి మంత్రులు పార్థసారథి, రవికుమార్‌లతో పాటు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు పర్చూరు నియోజకవర్గ పరిధిలో ఇటీవల జరిపిన క్షేత్రస్థాయిలో పర్యటనలో తమ ఇక్కట్లను బర్లీ రైతులు వారి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్రాల ద్వారా బర్లీ కొనకపోతే తాము నిండా మునగడం ఖాయమని ఆవేదన వ్యక్తం చేయగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. దీనినిబట్టి రైతుల వద్ద ఇంకా పెద్దఎత్తున బర్లీ నిల్వలు ఉన్నాయని ప్రత్యక్షంగా తెలుస్తోంది. కానీ కొనుగోళ్లపై మార్క్‌ఫెడ్ పొంతనలేని సమాధానాలు చెప్పడం వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడం కోసమేనని అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది

తాజా ప్రతిపాదనలు..

20,000 క్వింటాళ్ల బర్లీ పొగాకు సేకరణకు అనుమతివ్వాలనే ప్రతిపాదనలను అధికారులు ఈ నెల 1న మార్క్‌ఫెడ్‌కు పంపినట్లు సమాచారం. అక్టోబరు 25తో కేంద్రాలను మూసేసిన సంగతి తెలిసిందే. గడువు పెంచి 9,000 క్వింటాళ్లలోపుతో సరిపెట్టిన మార్క్‌ఫెడ్, ఇప్పుడు అదనంగా ప్రతిపాదనలు పంపడంపై రైతుల్లో నమ్మకం కుదరడం లేదు.

నేడు జొన్నతాళిలో శాంతి కల్యాణ మహోత్సవం

మార్టూరు, నవంబరు4(ఆంధ్ర జ్యోతి) : కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం సాయంత్రం మండలం లోని జొన్నతాళి గ్రామంలో గంగమ్మ దేవస్థానం వద్ద గంగా పార్వతీ సమేత శ్రీమహాకాళేశ్వరిస్వామి శాంతి కల్యాణ మహోత్సవం నిర్వ హించనున్నట్లు కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. అదే రోజు సాయంత్రం స్వామి పంచలోహవిగ్రహాలతో గ్రామోత్సవం, తదుపరి జ్వాలా తోరణం, అనంతరం స్వామి వారి కల్యాణం నిర్వహిస్తామని వివరిం చారు. గురువులు శ్రీశర్వాజీ ఆధ్వ ర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు కమిటి సభ్యులు తెలిపారు.

నేడు మార్టూరులో అఖండ కర్పూరజ్యోతి

మార్టూరు, నవంబరు4(ఆంధ్ర జ్యోతి) : కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం సాయంత్రం మండలం లోని అమరావతి నూలుమిల్లు ఎదు రుగా ఉన్న నాగార్పమ్మ దేవస్థా నంలో అఖండ కర్పూరపు జ్యోతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్ర మానికి విశేషంగా భక్తులు తరలి రావాలని కోరారు.

నేడు చీరాలలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ కట్

చీరాల, నవంబరు 4 (ఆంధ్ర జ్యోతి) : విద్యుత్ మరమ్మతుల కార ణంగా బుధవారం సరఫరాకు అంత రాయం కలుగుతుందని ఆ శాఖ అధి కారులు తెలిపారు. ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 12:30గంటల వరకు ఈపూరుపాలెం గ్రామమంతా సేవలకు అంతరాయం ఉంటుందని చెప్పారు. అలాగే ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు చీరాల మండల పరిధిలోని కొత్తపాలెం, విఘ్నేశ్వర కాలనీ అంత రాయం కలుగుతుందని తెలిపారు. అంతేకాకుండా మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు మున్సి పల్ పరిధిలోని పాపరాజుతోట, స్వర్ణ రోడ్డు, కొట్ల బజార్, పువ్వాడవారి వీధి, అయ్యప్పస్వామి టెంపుల్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విని యోగదారులు సహకరించాలని కోరారు.

నేడు అద్దంకిలో...

అద్దంకి, నవంబరు4(ఆంధ్రజ్యోతి) : విద్యుత్ టవర్ లైన్ల ఏర్పాటు నేపథ్యంలో బుధవారం అద్దంకి పట్ట ణంలోని ద్వారకానగర్, ఆటోనగర్, మండలంలోని శింగరకొండ, శింగర కొండపాలేలకు ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, అద్దంకి పట్టణంలోని కాకానిపాలెం, మౌలానగర్, గరటయ్య కాలనీ, రే జింగవరం రోడ్డు తదితర ప్రాంతా లలో ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివే యనున్నట్లు డీఈఈ దామోదరం తెలిపారు.

నేడు బల్లికురవలో ...

బల్లికురవ, నవంబరు 4(ఆంధ్ర జ్యోతి) : బల్లికురవలో నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటులో భాగంగా బుధవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తా మని ఇన్‌చార్జి ఏఈ సుబ్బారావు తెలి పారు. వినియోగదారులు సహకరిం చాలని ఆయన కోరారు.

నేడు కార్తీక పౌర్ణమి.. తీర ప్రాంతాల మూసివేత

చినగంజాం, నవంబరు 4(ఆంధ్ర జ్యోతి) : మండల పరిధిలోని మోటు పల్లి, బాపయ్యనగర్, పల్లెపాలెం సముద్ర తీరప్రాంతాలను మూసివేసి నట్లు చినగంజాం ఎస్ఐ శీలం రమేష్ మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావంతో సముద్రంలో పెద్ద గుంతలు ఏర్పడి సముద్ర స్నానాలు చేయడానికి పరిస్థితులు అనుకూ లంగా లేవని వివరించారు. బుధ వారం జరిగే కార్తీకపౌర్ణమి పుణ్యస్నా నాలకు వచ్చే భక్తులకు తీరప్రాం తాల్లో అనుమతి లేదని తెలిపారు. పౌర్ణమి స్నానాలకు భక్తులు ఎవరూ రావద్దని, గ్రామాల్లో మైకు ద్వారా ప్రచారం చేశామని ఎస్ఐ తెలిపారు.

ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కోఆర్డినేటర్

మార్టూరు, నవంబరు4(ఆంధ్ర జ్యోతి) : మార్టూరు గ్రామంలోని ఎస్టీ కాలనీలోని ప్రాథమిక పాఠశా లను మంగళవారం జిల్లా సమగ్ర శిక్ష ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ సత్యసా గర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 151వ జయంతి సంద ర్భంగా ఆయన గురించి విద్యార్థులకు వివరించారు. ఆ తరువాత చిత్రలే ఖనం, వక్తృత్వ పోటీలను నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు జయకుమార్, సీఆర్పీ రామారావు పాల్గొన్నారు.

నీళ్లల్లోనే పైర్లు !


చింతగుంటపాలెం సమీపంలో నీటమునిగి ఉరకెత్తుతున్న మిర్చి

నేటికీ వెంటాడుతున్న తుఫాన్ ప్రభావం
ఉరకెత్తుతున్న పంటలు
ఆందోళన చెందుతున్న అన్నదాతలు

పర్చూరు, నవంబరు 4 (ఆంధ్ర జ్యోతి) : తుఫాన్ ప్రభావం రైతులను నేటికీ వెంటాడుతూనే ఉంది. కురిసిన భారీ వర్షాలు, వరదలకు కాలువలు, వాగులు పొంగిపొరలి పంట పొలాను ముంచెత్తాయి. వర్షం తగ్గి ఐదారు రోజులు గడుస్తున్నా నేటికీ పంట పొలాలను వరద నీరు వీడలేదు. రోజుల తరబడి వరద నీటిలో పైర్లు మునిగి ఉండటంతో ఉరకెత్తి ఎండు ముఖం పడుతున్నాయి. ఏమిచేయాలో పాలుపోని స్థితిలో అన్నదాతలు కొట్టు మిట్టాడుతున్నారు. మరో పక్క వాతావ రణ పరిస్థితులు, వర్ష సూచనల నేప థ్యంలో రైతుల్లో తీవ్ర నైరాశ్యం నెల కొంది. దీంతో ఈఏడాది సాగు పరిస్థితి ప్రశ్నార్థకంగా మారింది. పర్చూరు వ్యవసాయ సబ్‌డి విజన్ పరిధిలోని పర్చూరు, కారం చేడు, యద్దనపూడి, ఇంకొల్లు మండలాల్లో వరద ప్రభావా నికి వేల ఎకరాల్లో పైర్లు దెబ్బతి న్నాయి. కారంచేడు, పర్చూరు మండ లాల పరిధిలో వేల ఎకరాల్లో వరి పైర్లు ఇప్పటికీ వరద నీటిలోనే ఉన్నా యంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మిర్చి, పత్తి పైర్లు ఉర కెత్తి ఎండుముఖం పట్టాయి. పంట లను కాపాడుకునేందుకు అన్నదాతలు నానా అవస్థలు పడుతున్నారు. మరో పక్క ఖరీఫ్ సీజన్ కూడా నామమా త్రంగానే సాగటం, రబీ సాగు ఇలా వరదల నేపథ్యంలో పొలాలను ముంచెత్తటంతో ఏమిచేయాలో పాలు పోని స్థితిలో రైతులు అల్లాడిపోతు న్నారు.


కారంచేడు ప్రాంతంలో వరద నీటిలో మునిగి ఉన్న వరి పైర్లు


నూతలపాడు ప్రాంతంలో నీట మునిగిన పత్తి పైరు

వరిలో ఉల్లికోడు నివారణ చర్యలు చేపట్టాలి

అద్దంకి, నవంబరు4(ఆంధ్రజ్యోతి) : వరిలో ఉల్లికోడు నివారణ చర్యలు తీసుకోవాలని ఏడీఏ ఎఫ్రాయం చెప్పారు. మండలంలోని ధర్మవరం, శంఖవరప్పాడులో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ తరువాత వరిలో ఉల్లికోడు ప్రభావం ఎక్కువగా ఉందన్నారు. వర్షాలకు పంట నష్టపో యిన రైతుల జాబితా అన్ని రైతు సేవాకేంద్రాలలో ఉంచామని చెప్పారు. ఈ కార్య క్రమంలో ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ, శేషయ్య, ఖాజాబీ, శేషా రావు పాల్గొన్నారు.



ధర్మవరంలో వరి పంటను పరిశీలిస్తున్న ఏడీఏ ఎఫ్రాయం,ఏవో వెంకటకృష్ణ

యాజమాన్య పద్ధతులు పాటించండి

పంగులూరు, నవంబరు 4(ఆంధ్ర జ్యోతి) : రైతులు పంటసాగులో సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధి కారి డి.సుబ్బారెడ్డి సూచించారు. మంగ ళవారం మండలంలోని భగవాన్‌రాజు పాలెం, రామకూరు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహిం చారు. కార్యక్రమంలో వ్యవసాయ సహా యకులు హరి, బీబి జాన్, రైతులు పాల్గొన్నారు.

బల్లికురవలో...

బల్లికురవ, నవంబరు4(ఆంధ్ర జ్యోతి): వరి పంట సాగు చేసిన రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో శ్రీనివాసరావు చెప్పారు. మండలం లోని కొత్తూరు, వెలమవారిపాలెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈవో మౌలాలి పాల్గొన్నారు.

రోగాలను ముందుగా గుర్తిస్తే మరణాలను తగ్గించొచ్చు


వైద్య సేవలపై బాలింతలను ఆరా తీస్తున్న డాక్టరు మాలిని

చీరాల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : చిన్నారుల్లో తరచూ వచ్చే రోగాలను ముందుగా గుర్తిస్తే శిశు మరణాలను తగ్గించవచ్చని గుంటూరు ప్రాంతీయ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శిక్షణ కేంద్రం ప్రిన్సిపల్ మాలిని చెప్పారు. మంగళవారం అర్బన్ పరిధిలో మరియ మ్మపేట, పాపరాజుతోట, వైకుంఠపురం ప్రాంతాల్లో ఆమె పర్యటించి ఆరోగ్య కేంద్రాల నుంచి బాలింతలకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఆమె మాట్లాడుతూ ఇటీవల కాలంలో బాలింత తొలి ఏడు రోజుల్లో మరణాల సంఖ్య అధికంగా ఉంటున్నాయని చెప్పారు. ఈక్రమంలోనే మరణాల నియంత్రణకు సంబంధించి అవగా హన కల్పిస్తున్నట్లు వివరించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి
డీఎంహెచ్‌వో విజయమ్మ


సూచనలు ఇస్తున్న డీఎంహెచ్‌వో విజయమ్మ

పర్చూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ ప్రభా వంతో కురిసిన భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో నీరు కలుషి తంగా మారి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తీసుకునే విధంగా అవగాహన కార్యక్రమం నిర్వహించాలని డీఎంహెచ్‌వో విజయమ్మ చెప్పారు. మంగళవారం ఆశా డే సంద ర్భంగా లోకేటెడ్ సీహెచ్‌సీని డీఎంహెచ్ వో సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గర్భిణులు అన్ని రకాల పరీక్షలు చేయించుకునే విధంగా చూడా లన్నారు. పోషకాహార లోపం లేకుండా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే ఆహారాన్ని గర్భిణులు సద్వినియోగించుకునే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని చెప్పారు. లెప్రసీపై ఈనెల 17న పెద్ద ఎత్తున సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు ప్రశాంతి, పృథ్వీ, ఎంపీహెచ్‌వో టి.సుధాకర్, సీహె చ్‌వో రావి వరలక్ష్మి పాల్గొన్నారు.

మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్ గెలుపు స్ఫూర్తితో ర్యాలీ

అద్దంకి, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : భారత మహిళా క్రికెట్ జట్టు ప్రపంచ కప్‌ను గెలిచిన సందర్భంగా మంగళవారం రోటరీ క్లబ్ ఆఫ్ శింగర కొండ ఆధ్వర్యంలో గోపాలరావు వారి వీధి నుంచి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బాచిన శివ ధర పూర్ణచంద్రరావు, కార్యదర్శి అల హరి హరిప్రసాద్, డాక్టర్ దేవపాలన, అద్దంకి లేవిప్రసాద్, చప్పిడి వీరయ్య, పసుపులేటి ఆంజనేయులు, మహ మ్మద్ రఫీ, శ్రీనివాసులు, గూడా లక్ష్మా రెడ్డి, చిన్ని కామేశ్వరరావు, తమ్మన శ్రీనివాసరావు, శివయ్య తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న రోటరీక్లబ్ సభ్యులు

రోడ్డు మార్జిన్‌లో ఆక్రమణల తొలగింపు


ఆక్రమించి ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం, అరుగును తొలగిస్తున్న డ్రోజర్, పర్యవేక్షిస్తున్న అధికారులు

అద్దంకి, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : అద్దంకి పట్టణం సమీపంలో కలవకూరు రోడ్డులో ఇటుక బట్టీల వద్ద ఆర్‌అండ్‌బీ స్థలం ఆక్రమించి 1వ వార్డు వైసీపీ కౌన్సి లర్ కొత్తగొర్ల వెంకటసుబ్బారావు వినాయక విగ్రహం ఏర్పాటు చేసి, దాని చుట్టూ అరుగు నిర్మించారు. ఈ నేపథ్యంలో ఆదివారం అధికారులు పరిశీలించి స్వచ్ఛం దంగా తొలగించుకోవాలని తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం వరకు కూడా తొలగించకపోవటంతో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, ఆర్‌అండ్‌బీ అధికారులు డ్రోజర్‌తో తొలగింపజేశారు. సీఐ సుబ్బరాజు బందోబస్తు ఏర్పాటు చేశారు.

నేడు బండారు రామారావు 48వ వర్ధంతి

రాష్ట్ర వ్యాప్తంగా సత్యహరిశ్చంద్రుడు పాత్రతో గుర్తింపు

అద్దంకి, నవంబరు4(ఆంధ్రజ్యోతి) : పౌరా ణిక రంగస్థల నాటక ప్రదర్శనలలో అద్దంకి పట్టణానికి చెందిన బండారు రామారావుకు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఐదారు దశాబ్దాల క్రితం సత్యహరిశ్చంద్ర నాటకంలో కాటిసీనును బండారు రామారావు రక్తికట్టించేవారు. ఆయన మృతి చెంది 48 ఏళ్ల అయింది. నేటికీ ఆయన పాడిన కాటిసీను పద్యాలు నాటి తరం వృద్ధుల చెవులలో రింగుమని వినపడుతూనే ఉన్నాయి. రామారావు కుటుంబసభ్యులు ఆయన వారస త్వాన్ని కొనసాగిస్తూ నేటికీ రంగస్థల కళాకారు లుగా కొనసాగుతున్నారు.


కాటిసీనులో బండారు

మాక్ ఎలక్షన్‌పై అవగాహన

చినగంజాం, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం మాక్ ఎలక్షన్‌పై అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్‌ఎం కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వ ర్యంలో 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు బ్యాలెట్ బాక్సు ఓటు వేసే విధానం, క్యూలో వెళ్లడం తదితర విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. విద్యార్థులకు ప్రజా స్వామ్య విలువలు తెలియపర చటానికి ఈ కార్యక్రమం నిర్వహించి నట్లు హెచ్‌ఎం తెలిపారు. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు పి.శ్రీలక్ష్మి, చిలకా కుమార్, షాహిదా బేగం పాల్గొ న్నారు.


చినగంజాం జడ్పీ పాఠశాలలో మాక్ ఎలక్షన్ నిర్వహిస్తున్న విద్యార్థులు

106 మందికి దంత పరీక్షలు

అద్దంకి, నవంబరు4(ఆంధ్రజ్యోతి) : పుట్టపర్తి సత్యసాయిబాబా శతజ యంతి ఉత్సవాలలో భాగంగా మంగళ వారం సత్రం బడి, కట్టకిందపాలెం ప్రాథమిక పాఠశా లలో 106 మంది విద్యార్థులకు వారాహి దంత వైద్యశాల వైద్యులు చెన్నుపల్లి భావనా ప్రియదర్శిని, యామిని కృష్ణప్రియాంక ఆధ్వ ర్యంలో దంత పరీ క్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాసరావు, సుబ్బారావు, సాయిసేవాదళ్ కన్వీనర్ చిన్ని శ్రీహరి, ఉమాదేవి, అంజాద్‌బాషా, చప్పిడి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు దంత పరీక్షలు చేస్తున్న వైద్యులు

తుఫాన్ నష్టాన్ని పారదర్శకంగా అంచనా వేయాలి

అవీఇవీ

ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన కరణం వెంకటేష్


ఆర్డీవోకు వినతి అందజేస్తున్న వెంకటేష్, వైసీపీ నేతలు

చీరాల, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : తుఫాన్ కారణంగా రైతులు, నేతన్నల కుటుంబాల్లో కన్నీరే మిగిలిందని వైసీపీ నియోజకవర్గ ఇన్ చార్జి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. మంగళవారం వేటపాలెం మండలం దేశాయిపేట విఘ్నేశ్వర కాలనీలో నీట మునిగిన పంట పొలాలను, అలాగే మోకాళ్ల లోతు నీళ్లల్లో ఉన్న మగ్గాలను పరిశీలిం చారు. ఆయా బాధితులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వర్షం తీవ్రత అధికంగా ఉండటం వలన ప్రజలు పరిస్థితి దయనీయంగా ఉందని చెప్పారు. అనంతరం ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడును కలిసి సమస్య తీవ్రతను వివరించారు. ప్రభుత్వానికి నష్టం విలువ పారదర్శ కంగా రూపొందించి సాయం సమకూరే చూడాలని కోరారు. అందుకు సంబంధించిన వినతి పత్రాన్ని అందజేశారు. ఆయన వెంకటేష్ వెంట పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

చేనేతలకు నిత్యావసర సరుకుల పంపిణీ


నిత్యావసర సరుకులు అందజేస్తున్న తహసీల్దార్ సింగారావు

పంగులూరు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి) : కొండమంజులూరులో ఇటీవల తుఫాన్‌తో మగ్గం పనులు నిలిచి ఇబ్బందులు పడుతున్న చేనేత కుటుంబాలకు ప్రభుత్వం సమకూర్చిన నిత్యావసర సరుకు లను తహసీల్దార్ సింగారావు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కుటుంబాలను ఆదుకునేందుకు నిత్యావసర సరుకులు సరఫరా చేసిందన్నారు. ఈ ఒక్క గ్రామంలోని 59 చేనేత కుటుంబాలకు సాయం అందచేసినట్లు చెప్పారు. ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం, కేజీ నూనె, కంది పప్పు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు అందచేశారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్వేత, టీడీపీ నాయకులు చింతల సహదేవుడు, పీఏసీఎస్ అధ్య క్షుడు బత్తుల వెంకటరావు, వీఆర్వో రవి పాల్గొన్నారు.

నిత్యావసరాల అందజేత

బల్లికురవ, నవంబరు4 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల సంభవించిన మొంథా తుఫాన్‌తో తీవ్ర ఇబ్బంది పడిన పలు కుటుంబాలకు మంగ ళవారం రాత్రి నక్కబొక్కలపాడులో తహసీల్దార్ రవినాయక్, నీటి సంఘం అధ్యక్షుడు దర్శి రామస్వామిలు రేషన్ బియ్యం, తదితర వస్తువులను పంపిణీ చేశారు. నక్కబొక్కలపాడు గ్రామంలో చేనేత కార్మికులు వర్షపు నీరు వచ్చి తీవ్రంగా నష్టపోయారు.

మొక్కజొన్న విత్తనాలను నాటే యంత్రాల పంపిణీ


యంత్రాలను పంపిణీ చేస్తున్న ఏవో లావణ్య,అడ్వాంటా సీడ్స్ ప్రతినిధులు


మార్టూరు, నవంబరు4(ఆంధ్రజ్యోతి) : తక్కువ శ్రమ, వ్యయంతో మహిళా రైతులు యంత్రాల ద్వారా మొక్కజొన్న విత్తనాలను నాటడా నికి అవకాశం ఉంటుందని మండల వ్యవసాయ అధికారిణి లావణ్య చెప్పారు. మంగళవారం మార్టూరులో వ్యవసాయమార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో మండలంలోని మహిళా రైతులకు అడ్వాంటా సీడ్స్ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటిలో భాగంగా ఉచితంగా మొక్కజొన్న విత్తనాలను నాటే యంత్రాలను పంపిణీ చేశారు. ఏవో లావణ్య చేతుల మీదగా, కంపెనీ ప్రతినిధులు ఆ యంత్రాలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రోహిత్ కుమార్, సుమంత్ పాల్గొన్నారు.

కుష్ఠురోగుల గుర్తింపు సర్వేపై ఆశావర్కర్లకు శిక్షణ


శిక్షణ ఇస్తున్న డాక్టర్ శివచెన్నయ్య

పంగులూరు, నవంబరు 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ఈ నెల 17వ తేదీ నుంచి నిర్వహించనున్న కుష్ఠురోగుల గుర్తింపు సర్వేలో రోగ లక్షణాలు ఉన్నవారిని గుర్తించి తగిన సమాచారాన్ని పీహెచ్‌సీ వైద్యాధికా రికి అందచేయాలని డాక్టర్ శివచెన్నయ్య చెప్పారు. స్థానిక పీహెచ్‌సీలో మంగళవారం ఆశావర్కర్ల ప్రత్యేక సమావేశం జరిగింది. కార్యక్రమంలో ప్రదీప్, సీహెచ్‌వో జి.భారతి, ఎస్‌హెచ్‌వో భానుమతి పాల్గొన్నారు.

జేవీవీ ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు


విజేతలతో జేవీవీ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

పంగులూరు, నవంబరు 4(ఆంధ్రజ్యోతి): పంగులూరు ఉన్నత పాఠశాలలో మంగళవారం జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. సైన్స్ సంబరాలలో భాగంగా ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన చెకుముకి పోటీ లలో చందలూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు కైవసం చేసుకోగా, కొండమంజులూరు ఉన్నత పాఠశాల విద్యార్థి తృతీయస్థానంలో నిలిచాడు. విజేతలుగా నిలిచిన విద్యా ర్థులను జె.వి.వి. ప్రతినిధులు, ఉపాధ్యాయులు అభినందించారు.

బొబ్బేపల్లి జడ్పీ హైస్కూలులో...

మార్టూరు, నవంబరు4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బొబ్బేపల్లి జడ్పీ హైస్కూల్‌లో మంగళవారం జనవిజ్ఞాన వేదిక వారు మండల స్థాయిలో నిర్వహించిన చెకుముఖి సైన్స్ పోటీలలో మార్టూరులోని శ్రీనివాసా హైస్కూల్ విద్యార్థులు మొదటి, రెండు స్థానాలను గెలుచు కున్నారు. వారు ఈ నెల 23వ తేదీ జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించారని ఉపాధ్యాయులు తెలిపారు.

బల్లికురవలో...

బల్లికురవ, నవంబరు4(ఆంధ్రజ్యోతి): బల్లికురవ ఉన్నత పాఠశాలలో చెకుముకి సైన్స్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఎనిమిది ఉన్నత పాఠశాలల విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. కొప్పెర పాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వారికి నిర్వాహకులు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో ధ్యాయులు లింగారావు, డేవిడ్‌పాల్, పి. రామాంజనేయులు పాల్గొన్నారు.